بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 25

వార్షిక చందా 575/-రూ॥

24 జూన్, 2021 క్రీ, శ. 24 ఎహ్సాన్ 1400 హి, శ.

13 జుల్ ఖఅదా 1442 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِلّٰہِ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ وَمَا بَیۡنَہُمَا ؕ یَخۡلُقُ مَا یَشَآءُ ؕ وَاللّٰہُ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ۝

అనువాదం: భూమ్యాకాశముల మధ్య నున్నదంతయు అల్లాహ్‌దే. వాటిపై అతనికే అధికారమున్నది. అతడు అనుకున్నది పుట్టించును. అన్నింటిని చేయుశక్తి అల్లాహ్‌కు యున్నది. ( మాయిదా: 18).

**ఈ 14వ శతాబ్ధములో అల్లాహ్ తాలా నన్ను అవతారపురుషుడిగా పంపినాడు. తద్వారా నేను ముసల్మానులలో ఏర్పడిన అంతర్గత తప్పిదాలను దూరం చేసి, ఇస్లాం వాస్తవికతను ప్రపంచానికి చాటుతూ, ఇస్లాంపై బహిరంగముగా చేయబడుచున్న ఆరోపణలకు సరైన సమాధానంను ఇచ్చెదను.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### మసీహ్ మౌవూద్ (అ) అవతరణ ఉద్దేశము:-

హజ్రత్ ఈసా అలైహిస్సలాం సిలువపై నుండి ప్రాణాలతో క్రిందికి దించబడడం మరియు ఆ ఘటన నుండి రక్షించబడడంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంతో స్పష్టముగా, ఖచ్చితముగా తెలుపడం జరిగింది. కాని విచారకరమైన విషయమేమనగా, గత వెయ్యి సంవత్స రాలలో ఇస్లాంపై ఎన్నో సంక్లిష్ట పరిస్థితులు వచ్చిపడడం వలన ఈ అంశం కనుమరుగులో పడిపోయింది. ఫలిత ముగా దురదృష్టం కొద్ది ముసల్మానులలో కూడ హజ్రత్ మసీహ్ (అ) ప్రాణాలతో ఆకాశంపైకి తీసుకోబడినట్లు, ప్రళయదినమునకు ముందు ఆకాశం నుండి క్రిందికి దిగి వచ్చును అనే సిద్ధాంతం వ్యాప్తిచెందినది. అందుకే ఈ 14వ శతాబ్ధములో అల్లాహ్ తాలా నన్ను అవతార పురుషుడిగా పంపినాడు. తద్వారా నేను ముసల్మానులలో ఏర్పడిన అంతర్గత తప్పిదాలను దూరం చేసి, ఇస్లాం వాస్తవికతను ప్రపంచానికి చాటి చెప్పెదను. అంతేగాకా ఇస్లాంపై బహిరంగముగా చేయబడుచున్న ఆరోపణలకు సరైన సమాధానంను ఇచ్చెదను. అదే విధముగా ఇతర మతాలలో ఉన్నటు వంటి తప్పిదాలను బహిర్గపర్చుదును. ప్రత్యేకించి సిలువ ధర్మమును. అనగా క్రైస్తవ ధర్మమును. మానవజాతికే అతి ప్రమాదమైన మరియు మానవ జాతి ఆధ్యాత్మిక శక్తుల ఎదుగుదలకు మరియు ప్రగతికి అడ్డుగా నిలుచునట్టి దాని తప్పుడు మరియు నిరాశ పూరిత సిద్ధాంతాలను బట్టబయలు చేయుదును.

### మరియమ్మ కుమారుడైన ఏసును గూర్చి అసలైన అన్వేషణలు:-

ఇతర సమస్యాత్మక అంశాలతో పాటు మసీహ్ ఆకాశంపైకి వెళ్ళాడు అనే మరొక సమస్యాత్మక అంశం ఉంది. దురదృష్టం కొద్ది కొందరు ముసల్మానులు కూడ ఆ సమస్యలో భాగస్వాములైనారు. ఈ సమస్యాత్మక అంశంపైనే క్రైస్తవ సిద్ధాంతం ఆధారపడి యున్నది. ఎందుకనగా క్రైస్తవుల మోక్ష సిద్ధాంతం ఈసా(అ) సిలువపై మరణించినాడని విశ్వసించడంపైనే ఆధారపడి యున్నది. వారి సిద్ధాంతం ఏమిటనగా, మన కోసం మసీహ్ సిలువ వేయబడి ప్రాణాలు విడిచాడు, ఆ తరువాత మరల ప్రాణాలు పొంది ఆకాశంపైకి వెళ్ళిపోయాడు. దీనినే ఆధారం చేసుకొనియే మసీహ్ దేవుడు అని ప్రచారం చేశారు.

కాని, ఏ ముసల్మానులైతే తమ తప్పిదాల వలన సిద్ధాంతపరంగా క్రైస్తవులకు బాసటగా నిలిచారో వారు మాత్రం మసీహ్ సిలువపై మృతి చెందలేదని భావిస్తు ంటారు. కాని ఆకాశంపైకి తీసుకోబడ్డాడు అని మాత్రం విశ్వసిస్తారు. కాని అల్లాహ్ తాలా నాకు తెల్పిన సత్యమే మనగా, మరియమ్మ కుమారుడైన ఏసు తన కాలపు యూదుల చేతులో చాలా బాధలను అనుభవించారు. ప్రతి సత్పుర్షుడు తమ కాలంలో మూర్ఖపు వ్యతిరేకుల చేతులలో బాధించబడినట్లుగానే వీరు కూడ బాధించ బడ్డారు. చివరికి యూదులు తమ ప్రణాళికల ద్వారా, దుశ్చర్యల ద్వారా వారిని అంతమొందించాలని ప్రయత్ని ంచారు. వారికి శిలువ వేయాలని నిశ్చయించుకున్నారు. బాహ్యాముగా వారు తమ ప్రయత్నాలలో సఫలీకృ తులైనారు. ఎందుకనగా మరియమ్మ కుమారుడైన ఏసుకు శిలువ శిక్షను విధించడం జరిగింది. కాని తన సత్పుర్షులను, అవతారులను కాపాడుకొనునట్టి అల్లాహ్ తాలా శిలువపై మృతి చెందినచో లభించునట్టి శాపం నుండి తన ప్రవక్తను కాపాడినాడు. కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయించి వారిని శిలువపై నుండి ప్రాణాలతో క్రిందికి దింపించాడు. ఇందుకై అనేక సాక్ష్యాధారాలు కూడ ఉ న్నాయి. అవి కూడ మనకు ఇంజీల్ నుండే లభిస్తాయి. కాని ఇప్పుడు వాటిని గూర్చి ప్రస్తావించడం నా లక్ష్యం కాదు. శిలువ వేయునట్టి ఘటనలను క్షణ్ణముగా పరిశీలించినచో, ఇంజీల్‌లో చదివినట్లైయితే మరియమ్మ కుమారుడైన ఏసు ప్రాణాలతోనే శిలువపై నుండి క్రిందికి దిగిన ఆధారాలు మనకు లభిస్తాయి. కాని ఆ దేశంలో వారికి ఎక్కువ మంది శత్రువులు ఉన్నందున, అది కూడ వారి ప్రాణాలను తీయునట్టి శత్రువులని తెలుసుకొని, ఏ ప్రవక్త కూడ తన స్వదేశంలో తప్ప మరెక్కడ అగౌరవ పర్చబడడు అనే దేవుని వాక్కు ప్రకారం వారు ఆదేశాన్ని వదిలి వేయాలని నిశ్చయించుకొని ప్రస్థానం చేసినట్లు తెలుస్తుంది. అంతేగాకా తమ ప్రవక్తుత్వ బాధ్యతలను నెరవేర్చడం కొరకు తప్పిపోయినా ఇస్రాయిలీ గొర్రెలను అన్వేషిస్తూ ఇతర దేశాలకు బయలుదేరారు. ఫలస్తీన్‌నుండి అఫ్ఘానిస్తాన్ మార్గం ద్వారా కశ్మీర్‌కు చేరుకొని కశ్మీర్‌లో ఉన్నటు వంటి ఇస్రాయిల్ సంతితి వారికి ప్రచారం చేశారు. వారిని సంస్కరించారు, చివరికి వారు అక్కడే మృతి చెందారు. ఈ వాస్తవము నాకు తెలుపబడింది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 303-304, ప్రచురణ 2006)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మృతదేహాన్ని రాత్రి వేళలో ఖననం చేయడం:-

(1340) హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్‌హాఈ విధముగా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి జనాజ నమాజ్‌ను ఆ వ్యక్తిని రాత్రివేళ ఖననం చేసిన మరుసటి రోజు చదివించారు. హుజూర్ (స) మరియు హుజూర్ (స) అనుచరులు నిలబడినారు. ఇది ఎవరి సమాధి? అని హుజూర్ (స) అడిగితెలుసుకోగా, ప్రజలు ఇది ఫలాన వ్యక్తి సమాధి, ఇతనిని నిన్న రాత్రి సమాధి చేశారు అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ (స) అతని జనాజ నమాజ్ చదివించారు.

⌑ హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి ఉల్లాహ్ షా రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు: హజ్రత్ జాబిర్ రజి కథనమును ఆధారము చేసుకొని ఇబ్నే హబ్బాన్ నకలు చేశారు. రాత్రి వేళ సమాధి చేయకూడదని కొందరు ఫత్వా జారి చేశారు. ఇబ్నే హబ్బాన్ కథనపు పదాలు ఈ విధముగా ఉన్నాయి. అన్ననబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం ఝూజర అన్ యుఖ్‌బర రజులున్ లైలన్ ఇల్లా అన్ యుజ్‌తర్ర ఇలా జాలిక (ఫతహుల్ బారి సంపుటి 3, పుట 265) అనగా హుజూర్ (స) కేవలం తప్పని పరిస్థితిలలో కాకుండా మరే పరిస్థితులలో కూడ మృత దేహాన్ని రాత్రివేళలో సమాధి చేయకూడదని తెలిపారు. కొందరు ధర్మశాస్త్ర పండితులు (ఫుఖ్‌హాలు) ఈ కథనాన్ని ఆధారం చేసుకొనియే రాత్రివేళ సమాధి చేయకూడదని ఫత్వాను జారి చేశారు. ఈ ఫత్వాను రద్దు చేయడం కోసమే 69వ విభాగంను ఏర్పాటు చేశారు. ఇమాం ముస్లిం రహ కూడ ఒక వ్యక్తిని రాత్రివేళలో సమాధి చేయుటను గూర్చి ఒక కథనమును పొందుపర్చారు. ఆ కథనములో కూడ ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా చేయడానికి ఆయిష్టం తెలిపారు. ఆపై ఇలా ఉపదేశించారు. ఇజా కఫన అహదుకుమ్ అఖాహు ఫల్ యుహ్‌సిన్ కఫ్‌నహు అనగా మీఓ ఎవరికైన మీ సోదరుడి మృతదేహాన్ని సమాధి చేయవలసి వచ్చినచో మృతదేహాన్ని మంచిగా తయారు చేసి సమాధి చేయగలరు. దీని ద్వారా తెలియునదేమనగా హుజూర్ (స) అయిష్టాన్ని వ్యక్త పర్చుడానికి గల కారణం కేవలం మృతదేహాన్ని సరిగా తయారు చేయకపోవడమేఅని అర్థమవుతుంది. (సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడవాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్నవారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును.

నేను చదివి వినిపించినటు వంటి ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ధార్మిక పటిష్టతతో పాటు భయాందోళన స్థితిని శాంతియుత స్థితిగా మార్చుతానని వాగ్దానము చేశాడు. అందుకు నిబంధనగా ఈ అంశాలను పేర్కొనడం జరిగింది. అవేమనగా పటిష్టమైన విశ్వాసం ఉండవలెను, సత్కార్యములు చేయువారు కావలెయును, ప్రార్థనల హక్కులను చెల్లించువారు కూడ కావలెయును. అల్లాహ్‌కు మరొకరిని సాటిగా కల్పించకూడదు. ఎలాంటి అన్యారాధన భావాలు మీలో కల్గకూడదు.

ఒకవేళ మనం నమాజ్‌లను, జకాత్‌లను, దేవుని హక్కులను చెల్లించకుండా, దేవుని దాసుల హక్కులను చెల్లించకుండా ఉన్నచో ముందుగా తెల్పినట్లుగా దేవుని దయాకరుణలను మనం ఆకర్షించలేము. కావున కేవలం మనం మన చరిత్రను తెలుసుకోవడం వలన, మరియు నామమాత్రముగా ఖిలాఫత్ దినోత్సవములను జరుపుకోవడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఒక స్వచ్ఛమైన దైవ దాసులము కాకుండా, మనం మన నమాజ్‌లను కాపాడుకునే వారలము కానంత వరకు, దేవుని దాసుల హక్కులను, దేవుని హక్కులను చెల్లించువారలము కానంత వరకు మనం కేవలం ఖిలాఫత్ దినోత్సవంను జరుపుకోవడం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు.

అహ్మదీయులు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత పాశ్చాత్తాపం చెందుతూ అహ్మదియ్యత్‌ను వీడి తమలో చేరుతున్నారని ప్రకటనలు చేశారు. ఖ్వాజా హసన్ నిజామి గారు అహ్మదీయులకు ఈ విధముగా సలహా ఇచ్చారు. అహ్మదీయులు ఇప్పుడైన మిర్జా గారి మసీహ్ మరియు మహ్దీ వాగ్దానాలను తిరస్కరించండి. లేనిచో మిర్జా గారి లాంటి తెలివిగల, పాలన దక్షత గల వారు లేనందున అహ్మదియ్య జమాఅత్ భరించలేని వ్యతిరేకతను ఎదుర్కోబోతున్నది.

హ్జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆదేశము మేరకు విశ్వాసుల సమూహము మస్జిద్ నూర్‌లో గుమికూడెను. వీరు సుమారు రెండు వేల సభ్యులుండిరి. దాదాపు అందరు హ్జ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారిని తమ ఖలీఫాగా ఎన్నుకొనిరి. ప్రజలు తండోపతండాలుగా బైఅత్ కొరకు ముందుకు వస్తుండిరి. దేవదూతలు ప్రజలను పట్టుకొని ఈ ఎన్నిక బైఅత్ చేయాలని పట్టుకొస్తున్నట్లు దర్శకులకు అనిపిస్తుండును.

నవయువకునికి అల్లాహ్ తఆలా ఖిలాఫత్ ముకుతాడు సమర్పించగా ఎంత వేగంగా అతడు ప్రగతి పథంలో నడుస్తు జమాఅత్‌ను తీసుకొని ఎంతటి ప్రగతి లక్ష్యములను ఛేధంచుకుంటూ వెళ్లెనో హ్జ్రత్ ముస్లిహ్ మౌఊద్ ఖలీఫతుల్ మసీహిస్సాని 52 సం॥ల ఖిలాఫత్ కాలము సాక్ష్యముగా నిలిచినది. సమితి కోశాగారమును ఖాలీ చేసి పోయిన వారు ఖాదియాన్‌లో ఇకముందు క్రైస్తవుల అధికారము ఏర్పడునని ప్రకటించిరి. కాని నేడు అహ్మదియ్యాహ్ ఖిలాఫత్‌కు తోడుగా అల్లాహ్ తఆలా సహాయ సహాకారములు వున్నాయని, అవి క్రైస్తవులను ముహమ్మదీయ మసీహ్ పతాక నీడన సమావేశమగునట్లు చూపిస్తున్నాయని వారి తరాలు చూస్తున్నాయి.

తుదకు దైవ నిర్ణయము మేరకు నవంబర్ 1965 లో వారు మృతి చెందగా దైవ వాగ్దానముల ప్రకారము ద్వితీయ దైవ నిర్ణయమునకు తృతీయ రూపమును అల్లాహ్ తఆలా నిలిపెను. జమాఅత్ భయ స్థితిని తొలగించి శాంతిలోకి తీసుకొని వస్తూ హ్జ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ హస్తమున జమాఅత్‌ను ఏకము చేసెను. తద్వారా జమాఅత్ మరల ప్రగతిపథంలో కొనసాగెను.

అనంతరం జూన్ 1982లో హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కూడ మనకు దూరమైరి. అప్పుడు అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు హ్జ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ద్వారా జమాఅత్ భయ స్థితిని శాంతి స్థితికి మార్చెను. అప్పుడు జమాఅత్ అభివృద్ధిని చూసి శత్రువు అవాక్కయ్యెను.

అనంతరం దైవ నిర్ణయము మేరకు ఏప్రిల్ 2003లో హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె పరమపదించారు. అప్పుడు జమాఅత్ తీవ్ర దుఃఖానికి గురైనది. శత్రువు దృష్టిలో అహ్మదియ్యత్‌ను అంతమొందించుటకు ఒక చక్కటి అవకాశముండెను. కాని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానము ప్రకారము అతడు మరొక్కసారి జమాఅత్‌ను ఆదుకొనెను.

ఇప్పటి వరకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గుర్తించని ముస్లిములు వారిని గుర్తించుటకు, వారి బైఅత్‌లో చేరుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక! మొత్తం ప్రపంచములో ఇస్లాం పతాకము, హ్జ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము ఎగురుతున్నట్లు మనము అతి త్వరలో చూచెదము గాక! ప్రపంచమంతటా దైవ ఏకత్వము స్థాపితమైనట్లు మనము తిలకించెదము గాక!.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హ్జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 మే 2021, ( 28 హిజ్రత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ○ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ○ (النور:56-57)

మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడవాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్నవారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయ స్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాకు ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. ప్రార్థన (నమాజ్)ను స్థాపించుడు. దానము (జకాత్) చెల్లించుడు. మీరు అనుగ్రహించబడుటకు ప్రవక్తలకు విధేయులగుడు.

నిన్న మే 27వతేది. ఈ తేదిని మనం ఖిలాఫత్ దినోత్సవంగా గుర్తుంచు కుంటాము. ఖిలాఫత్ దినోత్సవంను పురస్కరించుకొని, దానిని ఆధారము చేసుకొని జమాఅత్ సభ్యులు సమావేశాలు జరుపుకుంటారు. ఫలితముగా జమాఅత్ చరిత్రను మరియు ఖిలాఫత్‌ను పురస్కరించుకొని మన బాధ్యతలను మనం తెలుసుకుంటాము. ఖిలాఫత్ బైఅత్ చేసిన తరువాత మనపై ఉన్నటు వంటి బాధ్యతలను నెరవేర్చుటకు ప్రయత్నించెదము. అలా అల్లాహ్ తాలా అనుగ్రహాలకు కూడ వారసులము అవుతాము. అల్లాహ్ తాలా మనపై చూపిన గొప్ప ఉపకారమేమనగా, నేటి కాలంలో అల్లాహ్ తాలా అవతరింపజేసిన అవతారపురుషుడిని మనం విశ్వసించాము. అసలైన ఇస్లాం బోధనలను మనకు నేర్పించడం కోసం అల్లాహ్ తాలా వారిని మనలో అవతరింపజేశాడు. వారి తరువాత ఖిలాఫత్ బైఅత్‌లోకి వచ్చాము. తద్వారా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధించిన బోధనలను మనం ఆచరిస్తూ ప్రపంచములో వాటిని వ్యాపింపజేయు వారలము కావలెయును. కావున అహ్మదియ్యా ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం ప్రతి అహ్మదియుడిపై ఒక గొప్ప బాధ్యతను వేస్తుంది. మనం ఈ బాధత్యను నెరవేర్చినప్పుడే అల్లాహ్ తాలా మనపై చూపిన ఉపకారపు హక్కును కూడ నెరవేర్చిన వారము కాగలము.

నేను చదివి వినిపించినటు వంటి ఈ సూక్తులలో అల్లాహ్ తాలా ధార్మిక పటిష్టతతో పాటు భయాందోళన స్థితిని శాంతియుత స్థితిగా మార్చుతానని వాగ్దానము చేశాడు. అందుకు నిబంధనగా ఈ అంశాలను పేర్కొనడం జరిగింది. అవేమనగా పటిష్టమైన విశ్వాసం ఉండవలెను, సత్కార్యములు చేయువారు కావలెయును, ప్రార్థనల హక్కులను చెల్లించువారు కూడ కావలెయును. అల్లాహ్‌కు మరొకరిని సాటిగా కల్పించకూడదు. ఎలాంటి అన్యారాధన భావాలు మీలో కల్గకూడదు. ఈ స్థితులను పొందడం కోసం అల్లాహ్ తాలా ప్రార్థనలను, ఆరాధనల హక్కులను తప్పకుండా చెల్లించవలెను. అది కూడ అల్లాహ్ తాలా తెల్పిన విధానంలోనే. నమాజ్‌ను కూడ నమాజ్ హక్కులను చెల్లించు విధముగా నలుపవలెను. దైవ మార్గములో ఖర్చు చేయుటకూడ చాలా తప్పనిసరి. కావున దైవ మార్గములో ఖర్చు చేయవలెయును. ప్రవక్త(స)పట్ల విధేయత చూపడం కూడ తప్పనిసరి. కావున వారి ఆదేశాలన్నింటిని ఆచరించుము.

కావున మనం ఈ విషయాలన్నింటిని గుర్తుపెట్టుకొని, మన జీవితాలను కూడ అందుకు అనుగుణముగా మల్చుకొనుటకు ప్రయత్నించినచో, ధార్మికతకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నిచ్చెదమని మనం చేసిన వాగ్దనమును వాస్తవ విధానంలో అమలు చేయుటకు ప్రయత్నించినచో అప్పుడే అల్లాహ్ తాలా మనతో చేసిన వాగ్దానాల మేరకు మనం అల్లాహ్ అనుగ్రహాలను పొందగలము. అప్పుడే మనం ఖిలాఫత్ యొక్క అనుగ్రహాల నుండి నిజమైన ప్రయోజనాలను పొందగలము. కావున ఈ సూక్తి విశ్వాసుల కొరకు ఒక గొప్ప భవిష్యవాణినిస్తున్నది. కాని తోడుగా మనలను ఆలోచించునట్లు కూడ చేస్తున్నది. ఎందుకనగా ఏ నిబంధనలనైతే పేర్కొనడం జరిగిందో వాటిని మనం పూర్తిగా అనుసరించనిచో అట్టి అనుగ్రహాల నుండి మనం నిజమైన ప్రయోజనాలను పొందలేము. ఒకవేళ మనం నమాజ్‌లను, జకాత్‌లను, దేవుని హక్కులను చెల్లించకుండా, దేవుని దాసుల హక్కులను చెల్లించకుండా ఉన్నచో ముందుగా తెల్పినట్లుగా దేవుని దయాకరుణలను మనం ఆకర్షించలేము. కావున కేవలం మనం మన చరిత్రను తెలుసుకోవడం వలన, మరియు నామమాత్రముగా ఖిలాఫత్ దినోత్సవములను జరుపుకోవడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఒక స్వచ్ఛమైన దైవ దాసులము కాకుండా, మనం మన నమాజ్‌లను కాపాడుకునే వారలము కానంత వరకు, దేవుని దాసుల హక్కులను, దేవుని హక్కులను చెల్లించువారలము కానంత వరకు మనం కేవలం ఖిలాఫత్ దినోత్సవంను జరుపుకోవడం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. కావున ఈ విషయంలో మనం విశ్వాసపు ఏ స్థాయిలో ఉన్నామనే మన స్థితిని పరిశీలించుకోవాలి. దేవుని భక్తి, భయం మనలోన ఉన్నాయా?. నిష్టాపరతకు చెందిన అతి సూక్ష్మ మార్గాలను మనం అనుసరిస్తున్నామా?. మనం అన్నింటికన్న ఎక్కువగా అల్లాహ్ తాలాను ప్రేమిస్తున్నామా?. మనం అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలన్నింటిని తూచ తప్పకుండా పాటిస్తున్నామా? అని చూసుకోవాలి. అదే విధముగా మన నడవడిక ఇస్లాం బోధనలకు అనుగుణముగా ఉన్నదా?, మన ఆచరణలు ఇతరులకు చూపుటకు ఆచరించడం లేదుకదా?, మన ఉపవాస దీక్షలు ఇతరులకు చూపునట్టి దీక్షలు కావుకదా?, మన హజ్ యాత్రులు కేవలం హాజి అనే పేరు తగిలించుకోవడం కోసం కాదుకదా? అని పరీక్షించుకొనుటకు మనం మన నడవడికను కూడ గమనిస్తూనే ఉండాలి. మన ప్రతి ఆచరణను కేవలం దేవుని ప్రీతి కొరకు ఆచరించినప్పుడే అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల పరిపూర్ణ విధేయతను చూపిన వారమగుదుము. మనశ్శాంతి లభించును, శాంతియుత వాతవరణం నెలకొనును. అదే విధముగా మన ప్రతి పని అల్లాహ్ మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటకు అనుగుణముగా ఉన్నప్పుడే మన సమాజం ఖిలాఫత్ ఆధ్వర్యంలో స్థిరపడిపోవును. కావున కేవలం నోటి మాటలతోనే సరిపెట్టకుండా అల్లాహ్ తాలా ఆదేశాలను కూడ ఎల్లప్పుడు మన ముందుంచుకోవాలి. సత్కార్యములను ఆచరించు విశ్వాసులే అనుగ్రహాల నుండి ప్రయోజనాన్ని పొందెదరు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: "అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో విశ్వాసంతో పాటు సత్కార్యములను ఆచరించవలెనని పేర్కొన్నాడు. సత్కార్యములనగా వాటి ఆచరణల వలన ఎలాంటి ఉపద్రవంలు తలెత్తకూడదు. మానవుని ఆచరణలు ఎల్లప్పుడు దొంగిలించబడుననే విషయమును గుర్తుంచుకొనుము. అది ఏమిటి?. ఆ దొంగ ఎవరు?. ఆ దొంగ ఎవరనగా వంచన. (అనగా మానవుడు ఇతరుల మెప్పు పొందడం కోసం పనులు చేస్తుంటాడు.) విచిత్రం. (ఏదేని ఒక సత్కార్యము చేసి, పుణ్యకార్యమును తలపెట్టి చాలా గొప్ప సత్కార్యమును చేశానని మనస్సులో భావించుకొనును) రకరకాల చెడు ఆలోచనలు (ఇలాంటి దురాలోచనలను అనేక సందర్భాలలో మానవుడు గ్రహించడు కూడ ). అట్టి ఆలోచనల వలన అతనికి పాపము అంటుకొనును. అతని సత్కార్యములు కూడ వ్యర్థమైపోవును. కావున సత్కార్యములనగా, దౌర్జన్యం, దుర్మార్గం, వంచన, గర్వంలతో పాటు మానవ హక్కులను హరించి వేయాలనే ఆలోచనలు కూడ రాకూడదు. అలా చేసిన పనులనే సత్కార్యములంటారు. (సత్కార్యములు చేయకపోవడము కాదు, చేసిన తరువాత వాటి ఆలోచనలు కూడ మనస్సులో కలుగకూడదు. అప్పుడే నిజమైన విశ్వాసుడు అనబడుతాడు, సత్కార్యములు చేయువాడు అనబడుతాడు.) ఏ విధముగానైతే సత్కార్యముల వలన పరలోకంలో కాపాడబడుతాడో అదే విధముగా ఈ భూలోకంలో కూడ సత్కార్యముల వలన కాపాడబడుతాడు. మరల ఇలా తెలిపారు: ఒకవేళ ఏ ఇంటిలోనైన సత్కార్యములను చేయునట్టి ఒక వ్యక్తి ఉన్నాకూడ, అతని వలన ఆ ఇంటి వారందరు కాపాడబడుతారు. కావున మీరు సత్కార్యములు చేయనంత వరకు కేవలం విశ్వసించడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274-275).

అందుకే విశ్వాసంతో పాటు సత్కార్యములను చేసి చూపడం కూడ ఒక నిబంధనయే. మరల ఇలా తెలిపారు: సత్కార్యములు మన నిర్ణయాలకు, మన అభిప్రాయాలకు అనుగుణముగా నిర్ధారించబడినవి కావు. మనం సత్కార్యములని అంటూ ఉంటాము. వాస్తవానికి సత్కార్యములనగా వాటిలో ఎలాంటి ఉపద్రవ లక్షణాలు ఉండకూడదు. ఎందుకనగా సత్కర్మ అనేది ఉపద్రవ రహితమైనది. ఏ విధముగానైతే ఆహారం పచ్చిగా కాకుండా, కుళ్ళినదిగా కాకుండా, దాని అసలు బరువు కంటే తక్కువగా కాకుండా, వెంటనే శరీరానికి ప్రయోజాన్ని చేకూర్చునదిగా, శరీరంలో ఇమిడిపోవునట్లుగా ఉన్నప్పుడే దానిని సరైన పోషక అహారం అని అంటారు. అందులో ఎలాంటి పోషకలోపాలు ఉండవు. కావున అదే విధముగా సత్కార్యములలో ఎలాంటి ఉపద్రవాలు ఉండకూడదు. అనగా దైవాదేశానికి అనుగుణముగా ఉండవలెను. అల్లాహ్ తాలా ఆదేశించిన మేరకు నడుచుకోవాలి. పైగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయం ప్రకారంగా నడుచుకోవాలి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపిన విధానముగా, స్వయముగా ఆచరించిన విధముగా ఉండవలెను. మరల ఇలా తెలిపారు: అందుకు అనుగుణముగానే ఉండాలి. వాటిని ఆచరించుటలో ఎలాంటి నిర్లక్ష్యం, సోమరితనంను వహించరాదు. ఆ పనిని ఆచరించి చూపడంలో ఒక భక్తిభావం ఉండాలిగాని, ప్రదర్శనకారితనం ఉండకూడదు. ఆ పనిని ఎలా చేయాలని నిర్ణయించబడిందో అదే విధముగా చేసి చూపవలెను. ఎప్పుడైతే మనం ఇలాంటి పనులను చేయుదుమో అప్పడే అవి సత్కార్యములనబడును. అంతేగాని స్వయముగానే నిర్ణయించుకోకూడదు. సత్కార్యములను గూర్చి స్వయముగా విశ్లేషణలు చేసుకోకూడదు. ఫలాన పదానికి ఫలాన అర్థం, ఫలాన పదానికి ఫలాన అర్థం అని స్వయముగా భావించుకోకూడదు. కేవలం అక్షరం అక్షరం పొల్లుపోకుండా పాటించాలి. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడమునే సత్కార్యమంటారు. మరల ఇలా తెలిపారు: గర్వము మోసం చేస్తుంది. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 425-426)

ఇది చాలా గొప్ప మరియు విలువైన విషయం. ఒకవేళ ఈ స్థితిని పొందినచో అల్లాహ్ తాలా వాగ్దానాల మేరకు అనుగ్రహాలను పొందువారలము కాగలము. ఇలాంటి వారే ఖిలాపతే అహ్మదియ్యను స్థిరపర్చుటకు చేసిన తమ వాగ్దానాలను పూర్తి చేసినవారు అనబడుదురు. అంతేగాని తమ స్వప్రయోజనాల కోసం సత్కార్యములను మరియు సరైన కార్యమును విశ్లేషించువారు మాత్రం కాదు. వారి గర్వం వారిని తన ఆధీనంలోకి తీసుకొంటుంది. ఇలాంటి వారు ఒకవేళ ఖిలాఫత్‌తో ముడిపడి ఉన్నామని వాగ్దానం చేసిన కూడ వారి వాగ్దానం వారికి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేదు. మేము ఖిలాఫత్‌తో ముడిపడి యున్నాము అని వారు ఎన్ని సార్లు వాధించిన పర్వాలేదు. ఎవరైతే స్వచ్ఛమైన మనస్సుతో ఖిలాఫత్ వ్యవస్థ పట్ల వినయ విధేయతలను ప్రదర్శిస్తారో వారు సరైన రీతిలో ఖిలాఫత్ పట్ల ప్రయోజనాన్ని పొందగలరు. వారే ఖిలాఫత్‌ను కాపాడు వారగుదురు. ఖిలాఫత్ కూడ వారిని కాపాడుతుంది. వర్తమాన ఖలీఫా గారి దుఆలు కూడ వారి పక్షంలో ఆమోదించబడును. వారి బాధలు ఖలీఫాను వారి కొరకు దుఆలు చేయునట్లుగా ప్రేరణను కల్గిస్తాయి. ఇలాంటి సత్కార్యములు చేయువారే దేవుని ప్రీతి కొరకు ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకుంటారు, ఖిలాఫత్ కూడ వారితో అనుబంధాన్ని పెంచుకుంటుంది.

ఇది స్వచ్ఛమైన ఖిలాఫత్. ఈ వ్యవస్థలో జమాఅత్ సభ్యులు మరియు ఖలీఫా అనుబంధము కేవలం దేవుని ప్రీతిని పొందాలనే ఆకాంక్షతో ఉంటుంది. ఇలాంటి ఖిలాఫత్‌యే జమాఅత్ పటిష్టతకు మరియు శాంతియుత వాతవరణంను

నెలకొల్పుటకు అనుగుణముగా ఉంటుంది. జమాఅత్ సభ్యుల మరియు ఖలీఫా గారి ఈ అనుబంధమే దేవుని అనుగ్రహాలను పొందునట్లు చేయును. ఇతర ముసల్మానులు కూడ ఖిలాఫత్ వ్యవస్థను స్థాపించాలని ప్రయత్నిస్తున్నారు. కాని వారు ప్రాపంచిక ప్రయోజనాల కోసం, ప్రాపంచిక ఎత్తుగడలతో స్థాపించాలని చూస్తున్నారు. కాని వారి ఈ కారణాలు మరియు ఎత్తుగడలు వారికి ఏ విధముగాను ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవు. వారు ఎంతగా ప్రయత్నించినప్పటికి వారి విధానాలపై ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పడదు. ఇకపై దేవుడు కోరుకున్న విధి విధానాలపైనే ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుంది. కావున ఈ విషయం మనంలో కృతజ్ఞత భావాన్ని పెంచునది కావాలి. మరియు అల్లాహ్ తాలా ముందు మోకరిల్లునట్లు చేయాలి. అతడు మనకు ఖిలాఫత్ వంటి ఒక గొప్ప అనుగ్రహాన్ని ప్రసాదించాడు. కావున ఎల్లప్పుడు మనం అల్లాహ్ తాలా భీతిని మన హృదయాలలో స్థిరపర్చుకొని తమ ఆచరణలను ఇవి అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలకు అనుగుణముగా ఉన్నాయా?, మనం చెల్లిస్తున్నటు వంటి అల్లాహ్ హక్కులు మరియు దేవుని ప్రాణుల హక్కులు అల్లాహ్ తాలా తెల్పిన ప్రామాణికానికి అనుగుణముగా ఉన్నాయా? లేవా? అని అనుక్షణం తప్పక పరిశీలించుకోవాలి.

ఈ సందర్భములో మనకు ఖిలాఫత్‌ను అనుగ్రహించాడని ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచు అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా మన ఆచరణలు ఉన్నాయా? లేవా? అని పరిశీలించుకుంటూ జీవితాన్ని గడపాలి. ఈ ఆలోచనలతోనే మనం జీవితాన్ని గడిపినచో, అట్టి ఆదేశాలకు అనుగుణముగానే మన ఆచరణలు ఉన్నచో, ఖిలాఫత్ సుస్థిరత్వం కోసం దుఆలు చేస్తున్నచో అప్పుడే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందుటకు అర్హులము అవుతాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ మనకు ఈ విషయాన్నే తెలియజేశారు. అనగా ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుందని అల్లాహ్ తాలా వారికి సంతృప్తిని కల్గించాడు. ఒకవేళ మనం అందుకొరకు సూచించబడిన నిబంధనలను పాటించినచో అల్లాహ్ తాలా వారికి ఇచ్చినటు వంటి శుభవార్తలన్నియు ఒకరోజు తప్పక పూర్తిగావించబడును అని తెలిపాడు. కావున వారు (అ) అల్ వసియ్యత్ సంచికలో ఖిలాఫత్ వ్యవస్థను గూర్చి చాలా గొప్పగా వివరించారు.

వారు(అ) ఇలా తెలిపారు:

అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయం చేస్తు వారికి విజయాన్ని చేకూరుస్తాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరము కొనసాగిస్తు వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రసులిహి (ముజాదిలా: 22) ఆ విజమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాల, దానిని ఎవరు ఎదుర్కోకూడదని ప్రవక్తలు, సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ గొప్ప చిహ్నాముల ద్వారా వారి నిజాయితిని బహిర్గతపరుచును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములోవ్యాపింప జేయదలిచారోదాని భీజము వారి హస్తములతోనే విత్తడము జరుగుతుంది. కాని వారిహస్తములతో దానిని సంపూర్ణం చేయడు. అపజయ భయాన్ని కల్గించుసమయంలో వారికి మరణమిచ్చి విరరోధులకు పరిహసించుటకు, వేళాకోళమాడుటకు, నిందించుటకు, దూషించుటకు అవకాశమును కల్పించును. వారు పరిహసించిన తరువాత తన రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరచు సామాగ్రిని కల్పిస్తాడు. (అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-305)

ఈ సందర్భమున మనం చూసుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి ప్రతి అహ్మదీయుడిని కంపించునట్లు చేసింది. అన్యులు ఎన్నో సంబరాలు చేసుకున్నారు. వారి (అ) మృతిపై ఎంత నీచమైన వాఖ్యలు చేశారనగా వాటిని విన్నచో మానవత్వం సిగ్గుతో తల దించు కుంటుంది. అల్లాహ్ మరియు అతని ప్రవక్త పేరున ఇలాంటి దూషణలు కూడ చేస్తారా అని మానవుడు ఆశ్చర్యపోవు విధముగా వ్యవహరించారు. ఆ దూషణలన్నింటిని ఇక్కడ ప్రస్తావించ వలసిన అవసరం ఏమియును లేదు. కాని వారు చేసిన ఇతర ప్రయత్నాలను గూర్చి ఇక్కడ వివరించెదను. వారు (అ) మృతి చెందిన తరువాత ఏ విధముగా జమాఅత్‌ను అంతమొందించాలి అని వారు చేసిన ప్రయత్నాలను గూర్చి తెలుపుతాను. జమాఅత్ ఐక్యతను దెబ్బతీయడం కోసం, అహ్మదీయులను అహ్మదీయత్ నుండి దూరం చేయడం కోసం ఎలాంటి అసత్య కథనాలను ప్రచారం చేసారో తెలియపర్చుతాను. ఉదా॥ పీర్ జమాఅత్ అలీ షా అనుకరులు ఈ విధముగా అన్నారు. మిర్జాయీలు పాశ్చాత్తాపం చెందుతూ బైఅత్ చేస్తున్నారు. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 204)

అనగా అహ్మదీయులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత పాశ్చాత్తాపం చెందుతూ అహ్మదియ్యత్‌ను వీడి తమలో చేరుతున్నారని ప్రకటనలు చేశారు. ఖ్వాజా హసన్ నిజామి గారు అహ్మదీయులకు ఈ విధముగా సలహా ఇచ్చారు. అహ్మదీయులు ఇప్పుడైన మిర్జా గారి మసీహ్ మరియు మహ్దీ వాగ్దానాలను తిరస్కరించండి. లేనిచో మిర్జా గారి లాంటి తెలివిగల, పాలన దక్షత గల వారు లేనందున అహ్మదియ్యా జమాఅత్ భరించలేని వ్యతిరేకతను ఎదుర్కోబోతున్నది. జమాఅత్ ఐక్యత దెబ్బతినును. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పుట 206).

ఎంతో రాజకీయ పద్ధతిలో, తమ వైపు నుండి మృదు స్వభావంతో ఈ సలహాను ఇచ్చాడు. ఈ వ్యక్తి ఎంతో సహజ స్వభావం గల వాడి వలే, బాహ్యాముగా ఎంతో అమాయకముగా, అహ్మదీయుల సానుభూతి పరుడిగా ఈ సలహాను ఇవ్వడం జరిగింది. ఆ సలహా ఏమిటనగా, మిర్జా గారు మృతి చెందారు. ఇక మిమ్ములను ఎవరు కూడ వ్యవస్థ పరంగా నడిపించలేరు. అందుకే అహ్మదియ్యత్‌ను వీడండి. మాలో చేరిపోండి. కాని వారికి ఏమి తెలుసు?, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానాలు “ నేను నీతో మరియు నిన్ను ప్రేమించేవారికి తోడుగా ఉంటాను” వంటివాటి వైభవాలను వారి కన్నులు చూడలేదు. (అల్ హకమ్, సంపుటి 11, సంఖ్య 46, డిసంబర్ 24, 1907, పుట 4).

అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా వారికి ఈ విషయాన్ని తెలియజేశారు. “నీ తరువాత నీ ఉత్తరాధికత్వపు పరంపర ప్రారంభమగును. నీతో చేసిన వాగ్దానాలు, భవిష్యవాణులు తప్పకుండా పూర్తి చేయబడును.” అని అల్లాహ్ తాలా వారితో వాగ్దానం చేసి వారికి సంతృప్తిని కల్గించాడు. కావున వారు ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియజేశారు: ప్రవక్త సమాజం రెండవ అద్భుత శక్తిని వీక్షిస్తుంది. ఇక్కడ ప్రవక్త సమాజం అని తెల్పుచూ వారు (అ) బలహీన అహ్మదీయుల మరియు సంకోంచంలో పడిపోవునట్టి అహ్మదీయుల అనుమానంను అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవక్త అని తెల్పుటకు భయపడుతుంటారు. అలాంటి వారి అనుమానాలకు సమాధానం ఇచ్చారు. “ నా సమాజం ప్రవక్తుత్వ సమాజం. నేను ప్రవక్తను” అని వారు (అ) స్వయముగా ప్రకటించారు. మరల వారు ఇలా తెలిపారు: ప్రవక్తల సమాజం రెండవ అద్భుత శక్తిని వీక్షిస్తుంది. కావున విశ్వాసంపై పటిష్టముగా ఉన్నవారు, మరియు సత్కార్యములను కొనసాగించు వారు ఈ శక్తిని తప్పక వీక్షించెదరు.

ఈ క్రమంలోనే వారు (అ) రెండవ అద్భుత శక్తి బహిర్గతంను గూర్చి ఈ విధముగా తెల్పినారు: మొత్తానికి అల్లాహ్ తాలా రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. మొదటిది: స్వయముగా ప్రవక్తల హస్తముల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. రెండవది: ప్రవక్త మరణాంతరము కష్టాలు ఎదురైనప్పుడు, శత్రువులు బలాన్ని ప్రయోగిస్తు ఇక వీర ఇపని చెదిరిపోయినదని ఆలోచింతురు. ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘసభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీనించిపోవును. కొందరు దురదృష్టవంతులు. మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శస్తాడు, కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుచును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు గారి సమయంలో ఈ విధముగానే జరిగింది. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) గారి మరణం అకాల మరణముగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యావాసులు మతభ్రష్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)ని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనము చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్ధానమును పూర్తి చేయును. వల యుమక్కినన్న లహుం దీనహుముల్లజిర్తజా లహుం వలయుబద్దిలన్నహుం మిన్ బఅది ఖౌఫిహిం అమ్‌న (అన్నూర్ :56) అనగా భయస్థితి తరువాత మళ్ళీ వారి పాదములను మేము స్థిర పర్చుదుము. (అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-305)

మరల ఇలా తెలిపారు: కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధులు రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయము గూర్చి మీరు దు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాడు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకుండునది. నేను వెళ్ళు

వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీ పై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్యవాగ్దానములు చేయువాడు, విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు. ఎన్నో ఆపదలు సంభవించును సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము వుండును. నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర అకృతి దాల్చిన ఒకదైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్థనలు చేయండి. (అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305-306)

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణి ప్రకారం మరియు అల్లాహ్ తాలా వాగ్దానాల మేరకు మనం గత 113 సంవత్సరాల నుండి అల్లాహ్ తాలా అనుగ్రహాలలో ఒక్కొక్క అక్షరం పూర్తికావడను చూస్తున్నాము. కాని వ్యతిరేకులు మాత్రం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన సమయంలో " అహ్మదీయుల తల తెగిపోయింది, ఇక వారి వద్ద ఏమియు లేదు " అని అనడం ప్రారంభించారు. నేను కొన్ని వారి మాటలను కూడ ఇంతకు ముందు తెలిపాను. అనగా వారిని నడిపించువారు ఎవరు లేరు అని అనేవారు.

పైగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ ను గూర్చి కర్జన్ గజట్‌లో ఈ విధముగా ప్రచురించారు: మిర్జాయిల వద్ద ఏమి మిగిలి యున్నది?, వారి తల తెగిపోయింది. ఒక వ్యక్తి వారి ఇమాంగా ఎన్నుకోబడ్డారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత ఇలా వ్రాయడం జరిగింది. అనగా ఒక వ్యక్తి వారి ఇమాంగా ఎన్నుబడ్డారు. వారితో ఇక ముందు ఏమి జరుగేది లేదు. కేవలం వారు మస్జిద్‌లో మీకు ఖుర్ఆన్‌ను చదివి వినిపించెదరు. కాని ఇంతకన్న గొప్ప కార్యవ్యం మరేదైనా ఉన్నట్లుగా ఆ తెలివి తక్కువ మూర్ఖులకు తెలుసునా?. ఈ కర్తవ్యం నిర్వహించడం కొరకే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తమ వారసులలో ఒక గొప్ప ప్రవక్తను అవతరింపజేయమని దుఆ చేశారు. ఫలితముగా ఈ వైభవోపేతమైన ధర్మశాస్త్రాన్ని వెంటపెట్టుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారు. ఇదే సంపూర్ణమైన, పరిపూర్ణమైన ధర్మశాస్త్రము. ఈ గ్రంథాన్ని పారయణం చేయువారు, చేయించు వారు ఇరువురు ఇహ పరలోకాలలో సఫలీకృతులవుతారు. ఈ ధర్మశాస్త్రపు బోధనలను వ్యాపింప జేయడం కోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారు. ఈ బాధ్యతలను నెర్వర్తించడం కోసమే ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభించబడింది. మొత్తానికి వారి వాఖ్యానములను విని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు " నేను మీకు ఖుర్ఆన్ బోధించు భాగ్యమునే అల్లాహ్ తాలా నాకు కల్పించుగాకా!, " అని అన్నారు.

(బదర్ ఖాదియాన్, జనవరి 7, 1909, సంపుటి 8, సంచిక 10, పుట 5)

ఈ బాధ్యతను వారు నెరవేర్చారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ ఎంతో గొప్పగా నెరవేర్చారు. కాని శత్రువుల ఆలోచనలు మాత్రం అనగా జమాఅత్‌లో పాలనపరమైన లోపాలు తలెత్తును, ఐక్యత దెబ్బతినును వంటి వాటిని వారు చూడాలనుకున్నారు గాని అవి వారిని నిరాశకు గురిచేశాయి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు కొంత మంది దాంభికులను మరియు అంజుమన్‌ను పట్టుకొనే వ్రేలాడాలనుకునే కొందరిని ఎంతగా అదుపు చేశారనగా, వారి వలన ఎలాంటి ఉపద్రవం ఉద్భవించలేదు. ఉద్భవింపజేయుటకు వారు సహసించలేక పోయారు. వారు తమ ఖిలాఫత్ యొక్క ప్రథమ ప్రసంగంలోనే ఇలా తెలిపారు: నేటి వరకు మీ స్వభావాలు ఎటువైపు మ్రొగ్గిఉన్నప్పటికి ఇకముందు మీరు నా ఆదేశాలను తప్పకుండా నెరవేర్చవలసి ఉంటుంది.

మరల వారు ఒక సందర్భములో మస్జిద్ ముబారక్‌లో ఎంతో ఉక్రోషభరితముగా ఇలా ప్రసంగించారు. మీరు మీ చేష్టల వలన నన్ను ఎంతగా బాధించారనగా, మీరు పెంచుతూ నిర్మించినట్టి మస్జిద్ భాగంలో నిలబడకుండా మా మిర్జా గారు నిర్మించినటు వంటి మస్జిద్ భాగంలోనే నిలబడి ప్రసంగిస్తున్నాను. అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రారంభ కాలంలో నిర్మించినటు వంటి మస్జిద్ భాగంలో అని అర్థం. ఆ భాగంలోనే వారు నిలబడి ఉన్నారు. అంతేగాని జమాఅత్ చందాల ద్వారా మస్జిద్ భాగాన్ని పెంచుతూ నిర్మాణం చేసిన భాగంలోకాదు. మరల వారు ఇలా తెలిపారు: నేను మీరు నిర్మించిన మస్జిద్ భాగంలో నిలబడలేదు. నేను కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రారంభ కాలంలో తమ స్వంత డబ్బుతో నిర్మించిన మస్జిద్ భాగంలోనే నిలబడినాను. అంతేగాని మీరు పెంచిన భాగంలోకాదు. నా తీర్మాణమేమనగా, జాతి మరియు అంజున్ రెండు ఖలీఫాకు విధేయులే. ఈ రెండు సహాయకులు మాత్రమే. అనగా అంజుమన్‌ను నమ్మేవారు, మరియు జమాఅత్ సభ్యులందరు. అంజుమన్ కేవలం సలహాదారుడిగా మాత్రమే పనిచేయును. ఒక సలహా దారిగా అంజుమన్ నుండి సలహాలు తీసుకోబడును. సలహాలు తప్పకుండా తీసుకోవాలి. అదే విధముగా మరల ఇలా తెలిపారు: ఎవరైతే ఖలీఫా కేవలం బైఅత్ తీసుకుంటారు, అంజుమన్ మాత్రమే నిజమైన అధికారి అని వ్రాసారో వారు ప్రాయశ్చిత్తం చేసుకోండి. ఒకవేళ ఈ జమాఅత్ నుండి ఎవరైన మార్గభ్రష్టత్వంను ఎంచుకొని బయటికి వెళ్ళినచో అతనికి బదులుగా నేను ఒక సమాజాన్నే అందిస్తానని అల్లాహ్ తాలా నాకు తెల్పినాడు. మరల ఇలా తెలిపారు: నమాజ్ చదువించడం, వివాహంలు చేయడం, బైఅత్ తీసుకోవడం ఖలీఫా పనులని కొందరు మాట్లాడుతున్నారు. వీటిని ఒక ముల్లా కూడ చేయగలడు. ఈ పనుల కోసం ఖలీఫా ఎందుకు?. ఇలాంటి పనులకు ఖలీఫా అవసరం ఏమాత్రం లేదు. మరల ఇలా తెలిపారు. ఇలాంటి పనులకు ఎలాంటి ఖలీఫా అవసరం ఏ మాత్రం లేదు. పైగా ఇలాంటి బైఅత్‌ను నేను లెక్కే చేయను. అందుకే ఇలాంటి బైఅత్‌ను నేను తీసుకోను. బైఅత్ అనగా సంపూర్ణ విధేయతను కనబర్చాలి. ఆ బైఅత్‌లో ఖలీఫా గారి ఏ ఆదేశాన్ని కూడ పాటించకుండా వదిలి వేయకూడదు. (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 3, పుట 262).

మొత్తానికి ఈ ప్రసంగం దాంభికుల మోసకారితనాన్ని నిర్వీర్యం చేయడమే గాకుండా వ్యతిరేకుల నోటిని కూడ మూసివేయునట్లు చేసింది. ఎవరినైతే వృద్ధుడు, బలహీనుడు అని భావించసాగారో వారు దేవుని సహకారంతో మాట్లాడినప్పుడు ఎంత అద్భుతముగా మాట్లాడారనగా, అందరు నోరువెళ్ళబెట్టుకొని కూర్చుండి పోయారు. గుసగుసలాడు వారు తమ నోటిని కట్టివేసుకున్నారు. మరోవైపు స్వచ్ఛమైన అభిమానం గల జమాఅత్ సభ్యులు ఒక నూతన ఉత్తేజంతో బైఅత్ వాగ్దానం చేశారు. ఆ తరువాత జమాఅత్ ఏ విధముగా అభివృద్ధి చెందినదో ఒక ప్రపంచం మొత్తం చూసింది.

మరల మార్చి 1914 లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పరమ పదించినప్పుడు జమాఅత్‌లో మరొక్కసారి భూకంప పరిస్థితి ఏర్పడినది. అన్జుమన్ (అనగా సమితి)ని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం నిజమైన వారసత్వముగా ఒప్పించాలని అన్జుమన్ పెద్దలు సంకల్పించి వుండిరి. అంతకుముందు వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ వలన మౌనము దాల్చినను ఇప్పుడు మరల తలెత్తిరి. అప్పుడే దాంభికులు సైతం లేచి కూర్చొనిరి. కాని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానము మేరకు అల్లాహ్ తఆలా సహాయ, సహాకార హస్తము ఖిలాఫత్‌ను రక్షించుటకు కారణమయ్యెను. హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్‌ను రాబోవు ఉత్తరాధికారిగా జమాఅత్ ఎన్నుకొనునని అన్జుమన్ పెద్దలకు ప్రమాదముండెను. కావున ఖలీఫాను ఎన్నుకోకూడదని, కనీసం కొంత కాలముకైనా ఇది వాయిదా పడాలని వారు చాలా ప్రయత్నించిరి. ఖలీఫా (ఉత్తరాధికారి) తప్పకుండా ఉండాలని హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు స్పష్టము చేసిరి. ఇంకా విస్పష్టంగా ఇట్లు వెల్లడించిరి. నేను ఖలీఫా కావలనే ఆసక్తి నాకు లేదు. మీరు కోరిన వ్యక్తిని ఖలీఫాగా చేసుకోండి. నేను నా కుటుంబము మొత్తం సహృదయముతో అతని బైఅత్ చేస్తాము. కాని తమను తాము అత్యంత మేధావులని భావించే వీరికి నిర్ణయము వారి పక్షమున వెలువడుననే ప్రమాదముండెను. కావున అధికారమును ఆశించేవారు ఈ విషయమును ఒప్పుకోలేదు. నేను ఎవరి బైఅత్ అయినా చేస్తాను, మీరు ఎవరినైనా నిర్ణయించుకోండి, కాని ఖలీఫా తప్పకుండా ఉండాలని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్సాని మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు అన్నప్పుడు వీరు వారి మాటను వినలేదు. ఈ నేపథ్యములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆదేశము మేరకు విశ్వాసుల సమూహము మస్జిద్ నూర్‌లో గుమికూడెను. వీరు సుమారు రెండు వేల సభ్యులుండిరి. దాదాపు అందరు హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారిని తమ ఖలీఫాగా ఎన్నుకొనిరి. ప్రజలు తండోపతండాలుగా బైఅత్ కొరకు ముందుకు వస్తుండిరి. దేవదూతలు ప్రజలను పట్టుకొని ఈ ఎన్నిక బైఅత్ చేయాలని పట్టుకొస్తున్నట్లు దర్శకులకు అనిపిస్తుండును. (సిల్‌సిలా అహ్మదియ్య, సంపుటి 1, పుట 330-331)

ఈ తతంగమంతా చూసిన సమితి పెద్దలలో కొందరు సమితి నిధిని మొత్తం సర్దుకొని అక్కడి నుండి మాయమైపోయిరి. కాని అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అల్లాహ్ తఆలా జమాఅత్‌కు ఏ విధంగా స్థిరత్వము ప్రసాదించెనో ప్రపంచము చూసినది.

నవయువకునికి అల్లాహ్ తఆలా ఖిలాఫత్ ముకుతాదు సమర్పించగా ఎంత వేగంగా అతడు ప్రగతి పథంలో నడుస్తు జమాఅత్‌ను తీసుకొని ఎంతటి ప్రగతి లక్ష్యములను చేధించుకుంటూ వెళ్లెనో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ ఖలీఫతుల్ మసీహిస్సాని 52 సం॥ల ఖిలాఫత్ కాలము సాక్ష్యముగా నిలిచినది. సమితి కోశాగారమును ఖాళీ చేసి పోయిన వారు ఖాదియాన్‌లో ఇకముందు క్రైస్తవుల అధికారము ఏర్పడునని ప్రకటించిరి. కాని నేడు అహ్మదియ్యహ్ ఖిలాఫత్‌కు తోడుగా అల్లాహ్ తఆలా సహాయ సహకారములు వున్నాయని, అవి క్రైస్తవులను ముహమ్మదీయ మసీహ్ పతాక నీడన సమావేశమగునట్లు చూపిస్తున్నాయని వారి తరాలు చూస్తున్నాయి. మేము మాత్రం ఇలాగే చూస్తున్నాము. ప్రపంచములోని అనేక దేశాలలో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ ప్రచార కేంద్రాలను తెరిచిరి. ఆఫ్రీఖాలో క్రైస్తవ ప్రచారకులు అహ్మదీయ ప్రచారకుల సమక్షములో నిలబడుటకు సాహసించేవారు కాదు. క్రైస్తవ వ్యాప్తికి అహ్మదియ్యత్ ఒక పెద్ద ఆటంకమని తుదకు వారు అంగీకరించాల్సి వచ్చెను. ఈ విషయమును వారు తమ నివేదికలలో ప్రస్తావించారు. సారాంశమేమనగా ఖాదియాన్‌పై దాడులు సలుపు ప్రణాళికలైనా కావచ్చును లేదా ప్రచార మైదానము కావచ్చును లేదా దేశ విభజన సమయము కావచ్చును ప్రతి సందర్భములో అ దృఢసంకల్పి ఖలీఫా జమాఅత్ నావను అల్లాహ్ తఆలా సహాయ, సహకారముతో సఫలీకృతంగా ముందుకు నడిపించి రక్షించెను.

తుదకు దైవ నిర్ణయము మేరకు నవంబర్ 1965 లో వారు మృతి చెందగా దైవ వాగ్దానముల ప్రకారము ద్వితీయ దైవ నిర్ణయమునకు తృతీయ రూపమును అల్లాహ్ తఆలా నిలిపెను. జమాఅత్ భయ స్థితిని తొలగించి శాంతిలోకి తీసుకొని వస్తూ హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ హస్తమున జమాఅత్‌ను ఏకము చేసెను. తద్వారా జమాఅత్ మరల ప్రగతిపథంలో కొనసాగెను. ఆఫ్రీకాలో పాఠశాలలు, ఆసుపత్రులు జారీ అయ్యే నూతన శకం మొదలయ్యెను. అహ్మదియ్యత్ పరిచయము ఆఫ్రీకాలో పెరిగే క్రొత్త కాలము ప్రారంభమయ్యెను. ప్రపంచవ్యాప్తముగా జమాఅత్ పరిచయం అధికమయ్యెను. అహ్మదీయులు వున్న ఆఫ్రీకాలోని దేశాలలో ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ మొదటి పర్యటన అయినప్పుడు అసాధారణ ఫలితములు కనిపించసాగెను. ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆఫ్రీకాలోని దేశాలలో పర్యటించినప్పుడు ఒక ఖలీఫా ప్రథమ పర్యటనగా నిలిచెను. 1974 సం॥లో అప్పటి ప్రభుత్వము అహ్మదీయులకు వ్యతిరేకంగా ఒక కఠినాతి కఠినమైన కార్యాచరణ చేపట్టి అహ్మదీయులకు విరుద్ధంగా ముస్లిమేతరులనే చట్టము పాస్ చేసెను. ఈ భయంకర దాడి నుండి సైతం జమాఅత్ ఖిలాఫత్ ఢాలు వెనక సఫలీకృతంగా బయటపడెను. జమాఅత్ అభివృద్ధిని నిలువరించాలనే శత్రువు ప్రయత్నములు విఫలము, అసఫలమయ్యెను. జమాఅత్ చేతిలో అడుక్కునే చిప్ప పెట్టుతామని మాట్లాడేవారు తమ కోరిక తీర్చుకోకుండానే మట్టిలో కలిసిపోయారు. క్రొత్త క్రొత్త ఆర్థిక వనరులను అల్లాహ్ తఆలా తెరిచెను. అనంతరం విదేశాలకు వెళ్లే మార్గములు సైతం తెరిచెను. 1974 సం॥ తర్వాత జర్మనితో పాటు వివిధ ప్రాంతాలకు వెళ్లినివారికి ఆర్థిక వనరులు లభించినవి. శత్రువు ఏ విధంగా కృషి చేసెను, ఖిలాఫత్ పర్యవేక్షణలో ఏ విధంగా అల్లాహ్ తఆలా వారి కొరకు నూతన మార్గములను తెరిచెను, వేలాది ఆర్థిక వసుతులను ఏ విధంగా ప్రసాదించెనో తమ సంతానమునకు, భావి తరాలకు వారు చెప్పవలెను.

అనంతరం జూన్ 1982లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కూడ మనకు దూరమైరి. అప్పుడు అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ద్వారా జమాఅత్ భయ స్థితిని శాంతి స్థితికి మార్చెను. అప్పుడు జమాఅత్ అభివృద్ధిని చూసి శత్రువు అవాక్కయ్యెను. అతడు క్రొత్తగా దాడికి ప్రణాళిక రచించెను. అహ్మదియ్య ఖిలాఫత్‌ను పనికిరాకుండా చేయాలని ప్రయత్నించెను. ఇలా తన దృష్టిలో శత్రువు తల నరికివేయాలని ప్రయత్నించెను. కాని అల్లాహ్ తఆలా ప్రణాళికలు ఎలా వున్నాయో ఆ మూర్ఖులకు, అంధులకు ఏమి తెలియును? అసాధారణ రీతిలో అల్లాహ్ తఆలా సహకరించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబెను పాకిస్తాన్ నుండి వలసపోయేటట్లు చేసెను. వలస తర్వాత నాలుగవ ఖిలాఫత్ ప్రగతికి క్రొత్త నాంది పలికెను. ఉపగ్రహం ద్వారా వర్తమాన ఖలీఫా, అహ్మదియ్యత్, స్వచ్ఛమైన ఇస్లాం నిజమైన సందేశము అహ్మదీయుల గృహములతో పాటు ఇతరుల గృహముల వరకు ప్రతి దేశములో చేరడం మొదలయ్యెను. తద్వారా ప్రచారానికి నూతన మార్గములు తెరుచుకొనెను. అనేక దేశములలో అహ్మదియ్యత్ ఏర్పడినది. ఇస్లాం నిజమైన బోధన వ్యాపించడం ప్రారంభమైనది. పవిత్ర ఖుర్‌ఆన్ ప్రచురణ గతము కంటే ఎక్కువైనది. దీని అనువాదములు క్రొత్త క్రొత్త భాషలలో కావడం మొదలైనవి.

అనంతరం దైవ నిర్ణయము మేరకు ఏప్రిల్ 2003లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె పరమపదించారు. అప్పుడు జమాఅత్ తీవ్ర దుఃఖానికి గురైనది. శత్రువు దృష్టిలో అహ్మదియ్యత్‌ను అంతమొందించుటకు ఒక చక్కటి అవకాశముండెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానము ప్రకారము అతడు మరొక్కసారి జమాఅత్‌ను ఆదుకొనెను. ఎలా ఆదుకొనెనగా వ్యతిరేక మౌల్వీలు సైతం ఇట్లు అంగీకరించిరి. మేము నిన్ను సత్యవంతుడని నమ్మము. కాని అల్లాహ్ తఆలా ఆచరణపరమైన సాక్ష్యము మీ వెంట ఉన్నట్లు మేము చూస్తున్నాము. అల్లాహ్ తఆలా ఆచరణపరమైన సాక్ష్యము మీ వెంట ఉన్నట్లు మేము నమ్మినను మిమ్మలను విశ్వసించుటకు సిద్ధముగా లేము. విశ్వాసుల దుఆలను అల్లాహ్ తఆలా విని భయ స్థితిని శాంతి స్థితిగా మార్చెను. ఇస్లాం చరిత్రలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఐదవ ఖిలాఫత్ కాలము మొదలయ్యెను.

ఇస్లాం ఆరంభ కాలములో పవిత్రమైన ఖిలాఫత్ నలుగురు ఖలీఫాల వరకు పరిమితం కాగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీ ప్రకారమే ఇప్పుడు ఐదవ ఖిలాఫత్ కాలము హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం కాలము నుండి ప్రారంభమైనది. ఇది కూడ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీ ప్రకారమే అయినది. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అవతరణ తర్వాత ఇస్లాం చరిత్రలో అనేక క్రొత్త అధ్యాయములు తెరుచుకున్నవి. ఐదవ ఖిలాఫత్ కూడ వాటిలో ఒక భాగమే. ఇప్పుడు జమాఅత్ నాయకత్వము అంత గట్టి చేతులలో లేదని శత్రువు భావించెను. కాని నిజమైన చెయ్యి అల్లాహ్ తఆలా చెయ్యి అని శత్రువుకు ఏమి తెలుసు. అది ఎవరిని బలపరచునో దానిని పటిష్టపరచును. నేడు శత్రువు అసూయ చూపుతో గతము కంటే అధికంగా జమాఅత్ ప్రగతిని చూస్తున్నది. ఈ కాలములో జమాఅత్ పరిచయం ప్రపంచమంతటా అసాధారణ రీతిలో అయినది. ప్రతి శ్రేణిలో ప్రతి దశలో అద్భుతంగా అయినది. నేను మాత్రం ఒక బలహీన వ్యక్తిని. ఏదో నా విశిష్టత వలన ఈ ప్రగతి జరగడం లేదు. ప్రపంచములోని ప్రభుత్వ గొప్ప నాయకులు, భవనములలో జమాఅత్ పరిచయం అగుతున్నది. ఇదంతా అల్లాహ్ తఆలా శుభములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అతడు చేసిన వాగ్దానముల వలన మాత్రమే జరుగుతుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీ ప్రకారమే జరుగుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్ ముద్రణ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల పని వివిధ భాషలలో పెరిగి పోయినది. ఎమ్.టి.ఏ.ద్వారా ప్రపంచములోని దేశములలో ఇస్లాం నిజమైన సందేశము అందుతున్నది. గతములో ఒక్క భాషలో ఒక్క చానల్ మాత్రమే వుండును. ఇప్పుడు ఎమ్.టి.ఏ. ఎనిమిది చానళ్లు ప్రసారమగుచున్నవి. ప్రపంచములోని వివిధ దేశములలో ఎమ్.టి.ఏ.స్టూడియోలు తయారైనవి. అక్కడి నుండి ఎమ్.టి.ఏ. ప్రసారాలు ప్రసారమైతాయి. ఇప్పుడు ఒక్క చోట స్టూడియో లేదు. ప్రతి చోట అనగా చాలా చోట్ల తయారైనవి. సోషల్ మీడియా ద్వారా కూడ ఇస్లాం నిజమైన సందేశము చేరుతుంది. పాకిస్తాన్ ప్రభుత్వము దీనిపై వివిధ రకాలుగా ఆంక్షలు విధించినది. కాని ప్రపంచములోని ఇతర దేశములలో గతము కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా మార్గములను తెరిచెను. ఖిలాఫత్‌తో సంబంధము ఏర్పాటు చేసుకొనుటకు ఈ కోవిడ్ మహమ్మారి వలన అల్లాహ్ తఆలా ఒక క్రొత్త మార్గమును కూడ చూపించాడు. అనగా ఆన్‌లైన్ లేదా వర్చువల్ మాధ్యమముల ద్వారా మీటింగులు జరుగుతున్నవి. తద్వారా నేరుగా జమాఅత్‌లో సంప్రదింపులు అగుచున్నవి. వర్తమాన ఖలీఫాతో నేరుగా ప్రజలు మార్గదర్శనము పొందుతున్నారు. నేను ఇక్కడ లండన్ నుండి ఒకసారి ఆఫ్రీకాలోని ఒక దేశముతో మరొకసారి ఇండోనేషియాతో, ఒక సారి ఆస్ట్రేలియాతో మరొకసారి అమెరికాతో భేటి అగుతున్నాను. ఇవన్ని అల్లాహ్ తఆలా సహాయ దశ్యములే. అల్లాహ్ తఆలా తన శుభముల దృశ్యమును చూపించగా, ఖిలాఫత్ వరము మనకు ప్రసాదించగా మనము ఎల్లప్పుడు దీని హక్కును చెల్లించువారము కావలెనని మనము ఎన్నడు మరచి పోకూడదు. తద్వారా మనము ప్రళయ దినము వరకు ఈ వరము నుండి ప్రయోజనము పొందుతూ పోవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా ప్రగతి గురించి వాగ్దానము చేశాడు. అల్లాహ్ తఆలా తన వాగ్దానమునకు విరుద్ధముగా చేయడు. కాని మనము దీనితో లబ్ధి పొందుటకు తమ వంతు పాత్ర పోషించవలెను. అల్లాహ్

తఆలాకు కృతజ్ఞతలు తెలుపుదాసులుగా మనము అతని ఆస్థానములో మోకరిల్లవలెను. ఖిలాఫత్ వరమును మనము మన ప్రతి మాట, ప్రతి పనితో చూపించవలసిన అవసరమున్నది. ఖిలాఫత్‌తో సంపూర్ణ విధేయత ప్రతిజ్ఞనను మనము మన చివరి శ్వాస వరకు పాటించటకు ప్రతి త్యాగముకు సిద్ధముగా ఉండవలెను. తద్వారా మనము ప్రళయ దినము వరకు మన భావితరాలను ఖిలాఫత్‌కు విధేయులుగా చేయు హక్కును చెల్లించగలము.

విశ్వాసముపై నిలుస్తు ప్రతి త్యాగము కొరకు సిద్ధముగా వున్నవారు అల్లాహ్ ఆలా శుభములకు వారసులగుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నమ్మకము కలిగించిరి. ఈ విషయమును వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా మిమ్ములను వృథా చేస్తాడని భావించకండి. మీరు దేవుని హస్తములోని ఒక విత్తనం. ఇది విత్తబడినది. ఈ విత్తనము పెరగును, వ్యాపించును. నలు వైపుల దాని శాఖలు వెలువడును. ఒక పెద్ద వృక్షమగును. దేవుని మాటను విశ్వసించిన, మధ్యలో వచ్చు ఆపదల నుండి భయపడని వారికి శుభాకాంక్షలు. ఎవరు తమ బైఅత్ ప్రతిజ్ఞలో సత్యవంతులో ఎవరు అసత్యవంతులో అని తెలుసుకొనుటకు మిమ్ములను పరీక్షించుటకు ఆపదలు సంభవించుట అనివార్యము. ఏదేని ఆపదతో పడిపోయిన వ్యక్తి అల్లాహ్ తఆలాకు ఎలాంటి నష్టము కలిగించలేదు. దౌర్భాగ్యము అతనిని నరకము వరకు చేర్చును. అతడు పుట్టకున్నచో అతనికి బాగుండెను. చివరి వరకు సహనము పాటించినవారు, వారిపై ఇబ్బందుల భూకంపములు వచ్చును, విపత్తుల తుఫానులు సంభవించును, జాతులు అవహేళన చేయును, ప్రపంచము వారిని తీవ్రంగా అసహ్యించుకొనును కాని తుదకు వారు విజయము పొందుదురు. అనుగ్రహముల ద్వారములు వారి కొరకు తెరువబడును. నేను నా జమాఅత్‌కు తెలుపవలెనని నన్ను ఉద్దేశించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. ప్రాపంచిక మలినము లేకుండా విశ్వసించినవారు, దాంభికము, పిరికితనం లేని, విధేయత రకాలలో సంపూర్ణమైన విశ్వాసము కలిగిన వారు అల్లాహ్ ప్రసన్నులు. వీరి అడుగులే సత్యముపై ఉన్నవని అల్లాహ్ తఆలా తెలిపెను. (అల్ వసియ్యత్ రుహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 309).

మరల వారిట్లు తెలిపిరి. దేవుని వాఖ్యము నాకిట్లు తెలిపెను. చాలా ప్రమాదములు ఏర్పడును, భూమిపై అనేక రకాల విపత్తులు సంభవించును. వాటిలోని కొన్ని నా జీవితములో సంభవించును. మరికొన్ని నా తర్వాత సంభవించును. ఈ సంస్థకు పరిపూర్ణ ప్రగతి అందించును. కొంత నా హస్తము ద్వారా మరికొంత నా తర్వాత.(అల్ వసియ్యత్, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 303-304)

కావున ఈ ప్రగతి పనులు సంభవించును. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా మనందరికి స్థిరత్వము ప్రసాదించుగాక! సంస్థ సంపూర్ణ ప్రగతి దృశ్యములను మనము మన కన్నులతో చూచువారమగుదుము గాక! తమ ప్రతిజ్ఞలను పూర్తి చేయువారిగా మమ్ము అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! తద్వారా అల్లాహ్ తఆలా వాగ్దానములు పూర్తి అగు దృశ్యమును మనము మన జీవితములో చూచెదము గాక! మన ప్రార్థనలు, మన నమాజులు, మన కర్మలు అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందునట్లు అగుగాక! మనము ఖిలాఫత్ నిజమైన భావమును పొందువారమగుదుము గాక! దీని గురించి మనము మన సంతానముకు చెప్పువారమగుదుము గాక! తద్వారా ప్రళయ దినము వరకు ఈ వరము నుండి మన భావితరాలు ప్రయోజనము పొందుతూ పోవును గాక!

దుఆల విషయములో నేను మరల దుఆలు గురించి చెప్పదలచితిని. పాకిస్తాన్ అహ్మదీయుల ను కూడ దుఆలలో గుర్తుంచుకోండి. ఎక్కడున్నను దుఆలలో గుర్తుంచుకోండి. పీడిత ముస్లిములు ఎక్కడున్నను పాలస్తీనాలో వున్నను వారిని దుఆలలో గుర్తుంచుకోండి. అల్లాహ్ తఆలా అందరి కష్టాలను దూరము చేయుగాక! సౌలభ్యములను కల్పించుగాక! అహ్మదీయులైన మనందరిని నిజమైన రీతిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బోధనను ఆచరించుటకు అనుగ్రహించుగాక! స్వచ్ఛమైన అహ్మదీయులు అగుదురు గాక! ఇప్పటి వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గుర్తించని ముస్లిములు వారిని గుర్తించుటకు, వారి బైఅత్‌లో చేరుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక! మొత్తం ప్రపంచములో ఇస్లాం పతాకము, హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము ఎగురుతున్నట్లు మనము అతి త్వరలో చూచెదము గాక! ప్రపంచమంతటా దైవ ఏకత్వము స్థాపితమైనట్లు మనము తిలకించెదము గాక!

---ఖుత్బా సానియా----

దుఆతో ఎలా గొప్ప గొప్ప కార్యములను నెరవేర్చవచ్చునో తెలుపుచు దుఆ ప్రాముఖ్యతను విస్తారముగా వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక సారి ఇట్లనిరి. వారు మిస్మరిజం అనగా శ్రద్ధ విద్య గురించి కూడ తెలిపినారు. మిస్మరిజంలో నైపుణ్యం గల వారు కూడ ఈ విద్యతో ప్రజలలో కొన్ని మార్పులు సృష్టించెదరు. కాని అవి తాత్కాలికమై, వ్యక్తిగతమై యుండును. విప్లవాత్మకముగా కూడ ఎలాంటి ప్రయోజనములు కలిగే విధముగా యుండవు. కాని దుఆలను పూర్తి షరతులతో చేసినచో అవి జాతుల భవిష్యత్తును మార్చివేయగలవు.

దీని వివరణలో వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను తెలిపినారు. ఇది హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గురించి గలదు. నేను గత మూడు జుమాల కంటే ముందు కూడ హజ్రత్ సూఫీ అహ్మద్ జాన్ గారు ఒక పీర్ వద్ద యుండి ఎలా సాధన చేసిరో తెలిపియుంటిని. కాని అనంతరం వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాంతో కూడ విశ్వాసము ఏర్పడెను. ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్థాయిని గుర్తించిరి. ఏది ఏమైనప్పటికి ఇప్పుడు నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు పదాలలో దీని వివరణను ప్రస్తావింతును. శ్రద్ధ విద్యతో ఇతరునిపై ప్రభావము వేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ స్థాయి ఇచ్చేవారో దీని ద్వారా స్పష్టమగును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. శ్రద్ధ విద్య ఏమిటి? కొన్ని ఆటల పేరు మాత్రమే. కాని భూమ్యాకాశములను మార్చివేయ గల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనకు పూర్వమే బరాహీనె అహ్మదియ్య వ్రాసియుండిరి. అది సత్పురుషులలో పండితులలో చాలా ప్రాచుర్యం పొందినది. పీర్ మన్జూర్ అహ్మద్ గారు, పీర్ ఇఫ్తిఖార్ అహ్మద్ గారి తండ్రి సూఫీ అహ్మద్ జాన్ గారు ఆ కాలములో దైవప్రసన్నులలో స్థానము పొందియుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరపత్రమును చదివిన తర్వాత వారు ఉత్త ప్రత్యుత్తరమును వారితో ప్రారంభించిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో ముందుగానే నాకు తెలుపగలరని కోరికను వ్యక్తపరచిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా పర్యటించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించినది. సూఫీ అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండగా సూఫీ అహ్మద్ జాన్ గారు వెంట వచ్చిరి. వారు (సూఫీ అహ్మద్ జాన్ గారు) రత్తర్ ఛత్తర్ వారికి అభిమానిగా యుండిరి. గత సమీప కాలములో (వారు మాట్లాడుచున్న కాలములో) రత్తర్ ఛత్తర్ గారు భారతీయ మహాపురుషులలో చాలా గొప్ప స్థానము కలిగియుండిరి, ప్రాంతము మొత్తంలో ఖ్యాతి పొందియుండిరి. దైవభీతి, భక్తి శ్రద్ధలతో పాటు వారికి శ్రద్ధ విద్యలో చాలా నైపుణ్యము కలిగియుండిరి. వారు (పీర్ గారు) నమాజ్ చదివినప్పుడు వారు కుడి ఎడమ అనేక రోగులు వరుసలలో కూర్చునేవారు. నమాజ్ తర్వాత వారు సలాం త్రిప్పినప్పుడు కుడి ఎడమ ఊదేవారు కూడ. (దీని ప్రభావము పడేది. శ్రద్ధ విద్య ప్రభావముండును) తద్వారా రోగులకు స్వస్థత కలిగేది.

సూఫీ అహ్మద్ జాన్ గారు పన్నెండు సంవత్సరములు ఈ పీర్ గారి శిష్యరికము పొందిరి, వారు గిర్ని తిప్పించుకున్నారని నేను గత ఖుత్బాలో తెలిపియుంటిని. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మార్గములో సూఫీ అహ్మద్ జాన్ గారు ఇట్లు వేడుకొనిరి. నేను ఎన్నో సంవత్సరములు రత్తర్ ఛత్తర్ వారి సేవ చేసినాను. ఫలితముగా అక్కడి నుండి నాకెంత శక్తి లభించెననగా నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై నేను శ్రద్ధ వేసినచో (మిస్మరిజం చేసినచో) అతడు అప్పటికప్పుడే పడిపోవును చూడగలరు. ఇది వినగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిలిచి, తన కర్ర కోణముతో భూమిపై ఒక చిహ్నమును ఏర్పరచుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ప్రత్యేక ఉద్రేక స్థితి ఏర్పడినప్పుడు ఏదో తవ్వుచున్నట్లు ఇలా భూమిపై నిదానముగా తన కర్రను రాకేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపిరి. ఏది ఏమైనప్పటికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగి, కర్రతో ఇదే విధముగా భూమిని తవ్వడం మొదలు పెట్టి, ఇట్లనిరి. సూఫీ గారు! అతడు పడిపోయినచో దీనితో మీకేమి ప్రయోజనము కలుగును? అతనికేమి ప్రయోజనము కలుగును ? వారు (సూఫీ గారు) నిజముగనే దైవ సన్నిహితులు అయినందున అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెను. అందుకే ఈ విషయము వినగానే వారిపై ప్రభావము చూపెను. (11వ పేజిలో చదువుము)

ఖద్ అఫ్లహల్ ముమినూన్. అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్.

(అల్‌ముమినూన్:2,3)

అనువాదము; నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. ఎవరు తమ ప్రార్థన (నమాజ్)లో వినయ విధేయతలు కల్గియుండిరో, ఈ సూక్తులలోని మొదటి సూక్తి ఖద్ అఫ్లహల్ ముమినూన్ అల్లాహ్ విశ్వాసులకు సఫలమగు నిశ్చయ శుభవార్త అందించెను. కాని ఎటువంటి విశ్వాసులు. వీరి అనేక నిబంధనలు తదుపరి సూక్తులలో ప్రస్తావించబడినవి. ఈ నిబంధనలతో జీవితమును గడిపేవారే సఫలమగుదురు. ఒక విశ్వాసికి వుండవలసిన నిబంధనలు, లక్షణములలో మొదటి విశిష్టత లేదా స్థితి ఏమనగా ఫీ సలాతిహిమ్ ఖాషివూన్ తమ సమాజులలో దైవభీతి కలిగి వుందురు.

సాధారణముగా "ఖాషి" అనగా సమాజులలో దైవభీతి గలవారని అర్థము చెప్పబడును. కాని దీనికి మరి కొన్ని అర్థములు కూడ గలవు. ఆ అర్థములన్ని పూర్తి కానంత వరకు ఒక నిజమైన విశ్వాసి ప్రమాణము ఏర్పడదు. నిఘంటువుల ప్రకారము ఈ అర్థములు గలవు. అతి వినమ్రత కలిగి వుండుట, ఖాషి అనగా తనను తాను ఎంతో హీనముగా భావించుట, తన మనసును అంతము చేయుట, విధేయత వహించుట, తనను తాను హీనునిగా భావించుటకు ప్రయత్నించు, చూపులు క్రింద వుంచుట, సంభాషణను తగ్గించుట, తక్కువ, నెమ్మదిగా చేయుట.

ఈ ఒక్క పదములో ఒక నిజమైన విశ్వాసి నమాజ్ ఆరాధనను ఎంత చక్కగా వర్ణించబడెనో చూడగలరు. ఏ మానవుడు అల్లాహ్ సన్నిధిలో తన ఆరాధనలతో ఈ ప్రమాణమును పొందుటకు మోకరిల్లునో తన విధేయతను తార స్థాయికి చేర్చునో, అల్లాహ్ ప్రీతి పొందుటకు తన మనసును అంతము చేసుకొనునో, ప్రస్తావించబడిన ఇతర విశిష్టతలను అలవర్చుకొనునో అతడు అల్లాహ్ సామీప్యమును పొందడంతో పాటు అల్లాహ్ హక్కును చెల్లించుచు, మానవుల హక్కును కూడ అల్లాహ్ ఆదేశానుసారము చెల్లించాలని దృష్టి సారించును. తద్వారా అతని ఈ నమాజులు ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించును. అనంతరం అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ క్రింది పద్యములో తెల్పినట్లుగా.

బద్ తర్ బనో హర్ ఏక్ సే అప్నే ఖయాల్ మే

షాయిద్ ఇతీసే దాఖిల్ హో దారుల్ విసాల్ మే

(అనగా తన దృష్టిలో అందరి కంటే హీనులుగా భావించుము.

బహుశా ఇటులనే దైవసన్నిధిలో ప్రవేశించవచ్చును.)

దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించును, దీనికి ప్రతిరూపమగుటకు ప్రయత్నించుచు తన గర్వము, అహంకార సంకెళ్ల నుండి స్వాతంత్ర్యమునకు కృషి చేయుచు తన ప్రాపంచిక సమస్యలను కూడ పరిష్కరించుకొనును లేదా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించును. సిగ్గుతో తన చూపులను నేలపై వాల్చుకొనుచు నమాజ్ స్థితిలోనే కాదు తమ దైనందిన జీవితములో కూడ దీనిని ఆచరించుచు అనన్య దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించును. తన సంభాషణను అదుపులో వుంచుకొనువాడు ఆరాధన గురించి దీని భావము పొందువాడు దైనందిన కార్యములలో కూడ అరవడం, జగడముల నుండి దూరముండును లేదా దూరముండుటకు కృషి చేయును. ఈ విధముగా దైనందిన కార్యములతో ముడిపడివున్న దుష్టత్వములను ఒక విశ్వాసి తన నమాజులు ఆరాధనల వలన అంతము చేయును.

ఇట్టి నమాజులు, ఇట్టి ప్రభావమును తనపై ఏర్పాటు చేసుకొనువారు సఫలమైరి. అని అల్లాహ్ తెల్పెను ఒక అనువాదము సఫలమగువారని చేయబడెను. సూక్తి అనువాదములో సఫలమగువారని నేను అనువాదము చేసితిని. కాని ఆ పదంలో ఏ విధముగా సఫలము పొందిరో అను కోణములో ఎంతో విశాలత గలదు. సౌలభ్యములు కలుగుట అను అర్థము నిఘంటువులో గలదు. ఈ పదమునకు సౌకర్యము కలుగుట, అదృష్టము లభించుట, కోరిక పూర్తి అగుట, రక్షణ లభించుట, మంచితనము, ఆనందము శాశ్వతముగా యుండుట, జీవిత వరములు లభించుట అను అర్థములు గలవు.

అల్లాహ్ ప్రీతి కొరకు సత్కార్యములు చేయువారు ఏ ఏ విధముగా లబ్ధి పొందుచున్నారు. అల్లాహ్ ఏ ఏ విధముగా వారిని కరుణించు చున్నాడు. ఇదంతయు మానవుని ఆలోచనకు అందని విషయము. ఒక విశ్వాసి ఈ వరములను పొందుటకు ప్రథమ, మరియు ప్రాముఖ్యమైన అడుగు తన నమాజులలో అత్యంత దైవభీతి పుట్టించుట అని అల్లాహ్ నిర్ణయించెను. ఈ విషయములను పొందుటకు ఆరాధించవలెను. నిరాడంబరత పలు ప్రాపంచికులు కూడ కొన్ని సార్లు చూపుదురు. కేవలము దుఃఖము చూపవలసి వచ్చినచో పలు ప్రాపంచికులు తమ ఇహలోక ప్రయోజనములు ప్రభావితమగు చోట్ల చిన్న చిన్న విషయములలో మానవుడు ఆశ్చర్య పడే విధముగా దుఃఖమును ప్రదర్శింతురు. వారు హీనాతి హీనులగుటకు కూడ సిద్ధమగుదురు. తాత్కాలికముగా భావాలను కూడ కొందరు ప్రకటింతురు. కొన్ని పరిస్థితులను చూచి లేదా కొందరి స్థితిగతులను చూచి దయ కూడ కలుగును. విశాదకర స్థితిని చూచి వారు ఎంతో ప్రభావితులగుదురు. కాని ఇదంతయు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు, ప్రపంచమునకు చూపుటకు లేదా తాత్కాలిక, తక్షణ భావములై యుండును. ఇదంతా అల్లాహ్ ప్రీతి కొరకు యుండదు. అల్లాహ్ ప్రీతిని పొందువాడు ఈ విషయములన్నిటి నుండి దూరముండును.

ప్రాపంచికుల భావా స్థితి గురించి లేదా బాహ్య, తాత్కాలిక, తక్షణ దుఃఖమును వ్యక్తపరచు వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"ఒక దుఃఖకర పద్యమును విని, బాధాకర సంఘటనను చూచి, దుఃఖపూరిత కథ విని ఎంతో తొందరగా రోధించే అనేక మంది సన్యాసులను నేను స్వయముగా చూచినాను. ఇదే విధముగా మరికొందరిని కూడ చూచినాను. ఎట్లనగా కొన్ని మబ్బులు ఎంత వేగముగా వర్షించుననగా తన పెద్ద పెద్ద చినుకులతో రాత్రి ఆరు బయట నిద్రించే వారికి తమ దుప్పట్లను తడవకుండా లోపలికి తీసుకెళ్ళే అవకాశము కూడ ఇవ్వవు. (అనగా వర్షము ఏ విధముగా ఒక్క సారిగా వర్షించునో అదే విధముగా ఒక్క సారిగా కన్నీళ్ళు ప్రవహించును. మరల ఇట్లనిరి) కాని ఇటువంటి అధిక వ్యక్తులను నేను నా స్వీయ అనుభవములో ఎంతో మోసగాళ్లుగా, ప్రాపంచికుల కంటే ముందున్నట్లు నేను సాక్ష్యమిత్తును. వీరి దుఃఖము, భీతి, రోధనను చూచినచో ఏదేని సమావేశములో ఇలా బాధ, దుఃఖమును వ్యక్తపరచుటకు అసహ్యము కలుగును." (బరహీనే అహ్మదీయ్య భాగం 5, రుహని ఖజాయిన్ సంపుటి 21, పుట194)

కొన్ని దృశ్యములను చూచి కన్నీరు ప్రవహించుటలో సమయము పట్టనివారు కూడ కొందరుందురు. రాని ఇదొక తాత్కాలిక భావము మాత్రమే, కాని స్వలాభములున్నప్పుడు ఆ వ్యక్తిలో ఏనాడు ఈ స్థితి ఏర్పడదు. ఒక వేళ ఏదైన సమయంలో స్వార్థముందని స్థితి చూపినచో ఆచోట ఈ భావోద్వేకములు కన్పించవు. కాని స్వార్థములున్నప్పుడు దౌర్జన్యమునకు కూడ పాల్పుడుదురు. వారికి ఏమాత్రం దయ కల్గదు. అల్లాహ్‌కు అనిష్టమైన మరికొన్ని దుష్టత్వములుండును. లేదా నమాజులు, ఆరాధనలు కేవలము ప్రదర్శించుటకై ఆచరించుదురు.

కావున ఎప్పుడైతే ఈ స్థితి నెలకొనునో అప్పుడే ఖద్ అఫ్లహల్ ముమినూన్ పరిధి లోకి ఏ విధముగా ప్రజలు వచ్చెదరో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌స్సాని (ర.అ) గారు ఇలా వివరించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర.అ) ఒక వ్యక్తి సంఘటనను వినిపించేవారు ( ప్రజలు అతనిని పొగడం కొరకు) అతను చాలా సంవత్సరములు క్రమం తప్పకుండ మస్జిద్‌లో నమాజ్ సల్పేవాడు, కాని అల్లాహ్ తాలా వారి గత పుణ్యం వలన వారి హృదయాలలో అతని గూర్చి ఈ




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

విషయమును తెల్పెను, దానితో అందరు అతనిని స్వార్థపరుడు అని పిలుచేవారు, (ప్రజలు పొగడ వలెననే కోరిక అతనిలో ఉన్నప్పటికి ప్రజలు మాత్రం అతనిని స్వార్థ పరుడనే పిలిచేవారు) చివరికి ఒక రోజు ఆ వ్యక్తికి ఆలోచన కల్గెను, ఇన్ని సంవత్సరముల శ్రమ అంతయు వృథా అయినది, ఏ ఒక్కరు కూడ నన్ను పొగడడం లేదు, ఒక వేళ అల్లాహ్ అనుగ్రహం కొరకు నేను ప్రార్థనలు సల్పినచో కనీసం అల్లాహ్ నన్ను అనుగ్రహించేవాడు, ఈ ఆలోచన అతనిలో కల్గడంతోనే అతను వెంటనే అడవిలోనికి వెళ్ళి కన్నీరు మున్నీరై భక్తితో ప్రార్థనలు సల్పడం ప్రారంభించెను. అంతేగాక ఇకపై కూడ కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకే ప్రార్థనలు సల్పెదనని, అతను చేసిన అపరాదములన్నింటికి క్షమాపణలు యాచించుదునని వాగ్దానం చేసుకొనెను, ఈ మార్పుకు ప్రతిఫలంగా అల్లాహ్ కూడ జనుల హృదయాలలో అతనిని గూర్చిన అలోచనలలో మార్పులు కల్పించెను, తదుపరి రోజు అతను గ్రామంలోనికి ప్రవేశించడంతో ప్రజల హృదయాలలో ఈ వ్యక్తి చాలా ఉన్నతుడైనప్పటికి మనమెందుకు అతనిని కించపరుస్తూన్నాము అనే భావన రావడంతో గ్రామ ప్రజలందరు చిన్న, పెద్ద ప్రతి ఒక్కరు అతనిని గౌరవించ సాగిరి. ప్రజలలో కల్గిన ఈ మార్పుతో ఆశ్చర్యచకితుడైన ఆ వ్యక్తి ఓ అల్లాహ్ ! నేను నీ అనుగ్రహం కోసం కేవలం ఒక రోజు మాత్రమే నమాజ్‌లు సల్పినందులకు ప్రతి ఫలంగా జనులందరు నన్ను గౌరవించసాగిరి అని అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పెను. (ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి : 17, పుట : 705)

ఒక్కసారి ఆలోచించండి తనలో కల్గిన మార్పు వలన అతను తన ప్రార్థనలన్నింటిని అల్లాహ్ కొరకు, అల్లాహ్ అనుగ్రహము కొరకు మరియు నియమ నిష్ఠలతో సల్పినందున అల్లాహ్ కూడ అతనిని అనుగ్రహించెను, ఫలితంగా ఇప్పుడు అతనిలో ప్రజలు పొగడవలెనన్న, గౌరవించవలెనన్న కోరిక లేకున్నను అతని పూర్వపు కోరిక ప్రకారం ప్రజలు అతనిని పొగడసాగిరి, గౌరవించసాగిరి, గతంలో కోరిక ఉన్నప్పటికి ఏమాత్రం ప్రయోజనం కలుగలేదు, అతనిలో కల్గిన మార్పు వలన అతని కోరిక నెరవేరడం జరిగినది,

ఈ సంఘటన ద్వారా మనకు తెలిసిన మరో విషయం ఏమిటనగా అల్లాహ్ తాలా గతంలో చేసినటువంటి మంచి పనులను కూడ స్వీకరిస్తూ వారి మార్గదర్శనం కొరకు దారిని చూపుతాడు, ఇందులో తెల్పినట్లుగా గత సత్ ప్రవర్తనను అల్లాహ్ ఇష్టపడడం అనగా అతని సత్‌ప్రవర్తన కారణంగా ప్రజల మాటల ద్వారా అతనికి వాస్తవం తెలిసినది, మరియు ప్రజలు అతనిని స్వార్థపరుడు అనడం కూడ అతని సంస్కరణకు దొహదపడింది, ఇది కేవలం అకస్మాత్తుగా సంభవించిన సంఘటన కాదు. నేను తెల్పినట్లుగా అల్లాహ్ తాలాకు గతంలో చేసిన మంచి పనులు నచ్చడం వలన అతని ప్రార్థనలు అల్లాహ్ అనుగ్రహం పొందునట్లుగా అల్లాహ్ తాలా మార్గంను నిర్దేశించడం జరిగినది. ఎందుకనగా అల్లాహ్ స్వయంగా అతనిలో మార్పు కోరుకున్నాడు, అందువలనే ప్రజలు అలా పిలవడం మూలంగా అతనిలో మార్పు కల్గినది. ప్రజలు అతనిని పొగడవలెననే కొరిక వలన అతడు తప్పుడు మార్గమును ఎన్నుకోరాదని, అతనిలో స్వార్థ బుద్ధి కల్గకూడదని, వాటివలన అతను మరికొన్ని పాపములలో మునిగి పోకూడదని అల్లాహ్ కోరుకున్నందుకే ఇతరుల మనస్సులో అతడు మంచివాడు కాదు అనే అభిప్రాయంను కల్గించడం జరిగినది, అల్లాహ్ అతని గత సత్కార్యముల వలన అతనిలో మార్పును ఆశించినందులకే అతనికి మార్గం చూపెను, అందులకే అతడు విజయం సాధించువారిలో చేరెను.

అందుకే గతంలో చేసిన మంచి పనులు తదుపరి జరిగిన తప్పులు, పాపముల నుండి రక్షణ కల్పించుటకు కారణమవుతాయి, అంతేగాక మానవుడు విజయం సాధించిన వారిలో చేరుతాడు. ఇది అల్లాహ్ దయానుగ్రహములపై ఆధారపడి యుంటుంది, అల్లాహ్ తాలా ఎవరినైన మార్చదల్చినచో ఈ విధముగా కూడ మార్పును కల్పిస్తాడు.

అతని విశ్వాసులందరికి ఖచ్చితమైన నమ్మకాన్ని కల్పించును. అల్లాహ్ అనుగ్రహముతో లబ్ధి పొందుటకు ప్రయత్నించేవారికి ఇచట అల్లాహ్ ఖచ్చితమైన సఫల వాగ్దానము చేసెను, ఇందుకు ప్రథమ నిబంధన నమాజ్‌లు, దుఆలతో దైవభీతి పొందుట , కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకే ప్రార్థనలు సల్పుట.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను ప్రస్తావించుచు విశ్వాసి స్థితి, మానవుని జన్మ వివిధ దశలతో పోల్చుతు ఉపదేశించిన దాని మొదటి భాగము అనగా అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్ ను నేను ప్రవేశపెట్టెదను. దీని వలన అల్లాహ్ కరుణామయ లక్షణములలో మానవుడు మునిపడి ఉండనిదే మరియు దానిని పొందుటకు కృషి చేయనంత వరకు లేదా తన ఆరాధనలను అల్లాహ్‌తో కలసి యుండుటకు ఒక ప్రయత్నముగా భావించనంత వరకు సత్కార్యాము సత్కార్యముగా నిలువదు. ఆరాధనలు కూడ శాశ్విత ఆరాధనలుగా మారవని తెలియును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. నమాజ్, దైవ స్మరణలో ఒక విశ్వాసికి లభించే దైవభీతి, భయము ఆ విశ్వాసికి మొదటి ఆధ్యాత్మిక దశ లగును. అనగా మృదుత్వము, రోధన, నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులత, వేడిమిని తనలో పుట్టించుకొనుట, ఒక భయకంపిత స్థితిని తనలో కల్పించుకొని వైభవోపేతుడైన అల్లాహ్ వైపు తన హృదయమును ఆకర్షింపజేయుట, ఇదే విషయమును ఈ సూక్తిలో వివరించబడెను. ఖద్ అఫ్‌లహల్ ముమినూన్. అల్లజీన హుమ్ ఫీ సలాతిహిమ్ ఖాషివూన్. అనగా నిశ్చయముగా విశ్వాసులు విజయులైరి. తన ప్రార్థన (కేవలము నమాజ్‌లోనే కాదు, తన అన్ని రకాల దైవ స్మరణ)లలో వినయ, విధేయతలు తెల్పువారు, రోధన , నిరాడంబరత, ఆత్మ విధేయత, వ్యాకులతతో తన పోషకుని స్మరణలో నిమగ్నమగుదురు.
(బరాహీనే అహ్మదియ్యా సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 188)

కావున నమాజ్‌లో లీనమైయ్యేవారు, దైవభీతి గలవారు, ఇతర ఆరాధనలలో కూడ నమాజ్‌లో పాటించిన సూత్రాలనే పాటిస్తూంటారు. ఆ సూత్ర వివరణను నేను ప్రారంభములోనే పదకోశపరంగా వివరిస్తూ వచ్చాను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పారు: ఆరాధనలన్నింటిలో సమాంతరతను పాటిస్తూంటారు, మానవుడు పచార్లు చేస్తున్నప్పుడు కూడ దైవ ధ్యానంలో నిమగ్నమై ఉంటాడు, అట్టి స్థితిలో కూడ వినయంను పాటిస్తూంటాడు. ఎప్పుడైనను ఆరాధనలలో క్రమం తప్పకుండ, అవసరములకు అనుగుణంగా, సందర్భాను సారంగా దైవస్మరణ చేస్తు, అతని ఆజ్ఞలను గుర్తు చేసుకుంటు వినయంతో, భక్తితో జీవనం కొనసాగిస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి; నమాజ్‌లో దైవభీతి ఆధ్యాత్మిక వ్యక్తికి ఒక ఇంద్రియమని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిశీలించిన వారు అర్థము చేసుకొనును. ఇంద్రియము వలే ఆధ్యాత్మికముగా సంపూర్ణ మానవుని లక్షణాలు, ఆధర్మములు ఇందులో దాగియున్నవి (బరాహీనే అహ్మదియ్యా సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 189)

ఇచట నేను తెల్పినట్లు మానవుని పుట్టుక వివిధ దశలతో ఉదాహరించబడెను. ఇప్పుడు ఆ ఉదాహరణల ప్రస్తావన జరుగుచున్నది. ఇంద్రియము గర్భసంచిలోకి వెళ్ళి బాబుగా పుట్టి, అనంతరము సంపూర్ణ మానవుడిగా సర్వ లక్షణములను పొందును. ఈ విధముగానే ఆధ్యాత్మిక భీతి దశలను అధిగమించుచు ఆధ్యాత్మికంగా కూడ మానవుడు సంపూర్ణమగును.

మరల ఇలా తెల్పిరి;

గర్భసంచిలోనికి ప్రవేశించనంత వరకు ఇంద్రియముకు ప్రమాదముందును. (అనగా గర్భసంచిలో చేరుకునేంత వరకు ప్రమాదము పొంచి యుండును, అల్లాహ్ నియమము మేరకు ఇంద్రియము గర్భములోనే పోషణ పొందుతు ఎదుగును) ఏదేని శ్రమలేకుండ అల్లాహ్ శుభము లభించినచో అది కరుణామయుడి యొక్క

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసించుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

స్వభావము వలనే సాధ్యమగును. ఉదా॥ భూమ్యాకాశాలు మె॥ వాటిని మానవుడి కొరకు అల్లాహ్ సృష్టించెను. లేదా మానవున్ని సృష్టించెను. ఇదంతయు కరుణామయ లక్షణముతో సంభవించినది. కాని ఏదేని కర్మ, ఆరాధన, కృషి, వ్యాయామమునకు ఫలితముగా లభించినచో అది దయాసాగరుని లక్షణము వలన సంభవించినదగును.

మరల ఇలా తెల్పెను; ఈ దైవ విధానమే మానవజాతిలో కూడ కొనసాగుచున్నది. మానవుడు నమాజ్‌లో భయ స్థితిని అవలంభించినప్పుడు దయామయుడి నుండి ప్రయోజనం పొందుటకు అర్హుడగును. ఇంద్రియము, ఆధ్యాత్మిక ఉనికి మెదటి దశలో గల మరియు భయ స్థితిలో తేడా ఏమనగా ఇంద్రియము గర్భసంచి వైపు ఆకర్షితమగును. ఇది దయామయుడైన అల్లాహ్ వైపు ఆకర్షితమగును. గర్భసంచిని ఆకర్షించక ముందు ఇంద్రియము వృదా అయ్యే అవకాశమున్నట్లే, ఈ ఆధ్యాత్మికత కూడ దయామయుడైన అల్లాహ్‌ను ఆకర్షించకముందే, బంధమును ఏర్పర్చుకొనక ముందే నాశనమయ్యే అవకాశమున్నది. (కావున కొన్ని దర్శన నిమిత్త ఆరాధనలు కరుణామయునితో అనుబంధమును ఏర్పర్చుకొనక ముందే నాశనమగును.) మరల ఇట్లు తెల్పిరి: ఏవిధముగానైతే మానవులు ప్రారంభదశలో తమ ప్రార్థనలలో దుఃఖమును, నిశ్చలత్వమును, మరియు వినయ విధేయతలను కల్గి యుండి దైవ ప్రేమికుల వలె ఎన్నో వింతలను ప్రదర్శిస్తుంటారు. అంతే కాక ఎన్నోరకాల కవ్వింపు చర్యలకు పాల్పడుచుంటారు. వాస్తవానికి అనుగ్రహ స్వభావుడైన ఆ కరుణామయుడితో ఎలాంటి అనుబంధము ఏర్పడక పోవడంతో (వీటన్నింటిని ప్రదర్శించినప్పటికి దయాసాగరుడైన అల్లాహ్‌తో ఏర్పడవలసిన అనుబంధము ఏర్పడకపోవడంతో) మరియు అతని అనుగ్రహము వారిని తనవైపు ఆకర్శింపకపోవడం వలన వారి వినయ, విదేయతలు భక్తి శ్రద్ధలన్నియు, వృధా అయిపోతుంటాయి. కొన్ని సందర్భాలలో వారి అడుగులు కూడ తప్పటడగులు వేస్తు చివరికి ఆరంభపు స్థాయి నుండి అథమ స్తాయికి చేరుకోవడం జరుగుతుంది. (ఈ కాలంలో అవతార పురుషులను స్వీకరించి తదపరి ధిక్కరించిన వారి స్థితి ఇలానే ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో కూడ ఇలాంటి వారు ఉండేవారు. డాక్టర్ అబ్దుల్ హకీం, అన్ని విధాల పరిజ్ఞానం ఉన్నప్పటికి సద్గుణాలను పొందినప్పటికిచివరికి చేజారిపోవడంతో ధార్మికం నుండే వైదొల్గిన పరిస్థితి ఏర్పడినది.)

మరల ఇలా తెల్పిరి: ఇది ఒక అద్భుతమైన అనుబంధము. ఏవిధముగానైతే శారీరక రూపమును ఇంద్రియపు ప్రథమ స్థాయిగా పేర్కోనబడుతుందో మరియు ఎప్పటి వరకైతే గర్భం వైపు ఆకర్శింపబడి దాని తలపులను తట్టదో అప్పటివరకు దానికి ఎలాంటి ప్రాదాన్యత ఉండదు. అదేవిధముగా ఆధ్యాత్మిక జీవనం కొరకు భక్తిని ప్రథమ స్థాయిగా పేర్కొనడం జరుగుతుంది. ఎప్పటి వరకైతె ధయాసాగరుడైన అల్లాహ్ వైపు ఆకర్శింపబడి అతని సన్నిధిని చేరుకొనడో అప్పటివరకు అట్టి భక్తికి ఎలాంటి ప్రాదాన్యత లభించదు. అల్లాహ్ సహాకారం ఉన్నప్పుడు మాత్రమే మనము అతని సన్నిధిని చేరుకోగలము. దయాసాగరుడితో అనుబంధము ఏర్పడినప్పుడే ఆ భక్తి సఫలం అవుతుంది. లేనిచో అది కేవలం ప్రదర్శింబడునదిగా మాత్రమే మిగులును. మేము చాలా రోధించినను, ఆర్తనాదాలు చేసినను మా ప్రార్దనలు ఆలకించబడలేదు అని కొందరు అంటుంటారు అంటు ఉంటారు. వాస్తవానికి అలాంటి వారందరు వారి స్థితి గతులలో ఇతర అంశములు నెరవేర్చుచున్నారా? లేదా అని పరీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా గలదు.

మరల ఇలా తెల్పెను; ఇందు కొసమే తమ జీవితంలో ఏదో ఒక సమయంలో దైవ స్మరణ, నమాజ్‌లలో ఆవేదన చెందుతు, రోధించుచు దైవభీతితో ఆనందమును పొందిన వారినెందరినో మనము వీక్షించి ఉండవచ్చును. కాని ఏదో తెలియని పిశాషం వారిని వెంటాడడం వలన ఒకేసారి శారీరక సుఖాలకు బానిసలై, మరల ప్రపంచ సాధనలో నిమగ్యమై ఆ భావాలన్నింటిని కోల్పోయిరి. ఇది చాలా భయానక స్థితి. ఎందుకనగా వారి భక్తిపూర్వమైన కర్మలు. దయాసాగరుడితో అనుబంధము ఏర్పర్చుకొనక ముందే అవి వృధా అయినవి. అంతేగాక దయా ప్రపూర్ణుడైన అల్లాహ్ ఆత్మీయత అందులో తన ప్రభావంను చూపుటకు పూర్వమే వారి అట్టి స్థితి విచ్ఛలించి, అంతరించి పోతుంది. (జమీమా బరాహీనే అహ్మదియ్య సంపుటి 5, రుహాని ఖజాయిన్ 21, పుట 188–189)

కావున ఏ ఒక్కరు కూడ తమ ప్రార్థనలు దైవభీతికి చెందుతు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి అని ప్రకటించుకోలేరు. ఏవిధముగానైతే నేను ముందే వివరించినట్లు అన్ని భావాలతో అనగా అది వివరణ రూపకంగా, అర్ధరూపకంగా, వ్యాసరూపకంగా పూర్తిగావించబడి ఉండవలెను. ఏప్పుడైతె ఈ భాగములతో అనగా వినయవిధేయతను ప్రదర్శిస్తూ ఆచరించ బడుతాయో అప్పుడే అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహము వలన వారికి ఫలాలు అందిస్తుంది. ఏ విధముగానైతే బాహ్యరూపములో ఎప్పుడు గర్భం దాల్చునో, ఎప్పుడు బాలుడు సిద్ధమగునో, ఎప్పుడు జన్మించునో తెలియని విధముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సాలాం ఇచ్చిన ఈ ఉదాహారణలో రహీమ్ దేవుని రహీమియ్యత్ ఎప్పుడు ఆమోదించి ఫలితము అందించునో అతనికి తెలుయదు. కావున వరసగా ప్రయత్నించవలసిన అవసరం ఎంతైన గలదు.

(ఈ సమయంలో ఏవరిదో ఫోన్ మస్జిద్‌లో మ్రోగడంతో హుజూర్ అన్వర్ ఎవరి ఫోన్ అయితె మ్రోగుతుందో వారు దానిని స్విచ్ ఆఫ్ చేయగలరు. ఇక పై మస్జిద్‌లోనికి ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి రాగలరని ఆదేశించిరి)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సాలాం ఇంద్రియపు ఉదాహరణ నిస్తూ తెల్పిన విధముగా ఇంద్రియము గర్భసంచిలోకి ప్రవేశించి లోపములకు గురి అయ్యే అవకాశమున్నట్లే ఒక్కోసారి దైవభీతికి ఫలితము లభించిన సందేశహరులను స్వీకరించి వీడిన వారి వలె కొన్ని సార్లు అనుమానము పుట్టును, తనకు గర్వము కల్గును. అహంకారము, గర్వమే మరల సత్యాకార్యముల నుండి వారిని దూరము చేయును. దైవ సందేశహరులతో అనుబంధము ఉన్నంత వరకు వారి అనుబంధము కూడ అల్లాహ్‌తో కొనసాగును. ఈ బంధమును వీడగానే అవమాన, దుర్మార్గ బావిలో పడిపోవుదురు. కావున ఎల్లప్పుడు అల్లాహ్ భయమును దృష్టియందుంచుకొనవలెయును. తన అల్ప ప్రయత్యములు ఒకటి, రెండు దుఆల ఆమోదం లేదా పలు సత్య స్వప్నములు పై గర్వపడకూడదు. ఒకటి, రెండు దుఆల ఆమోదం లేదా పలు సత్య స్వప్నములు చూడడంతో మీరు సఫలులైన వారిలో పరిగణించ బడుదురని అల్లాహ్ ఎక్కడ పేర్కోనలేదు.

అల్లాహ్ సామిప్యము పొందేవారు, సఫలమగువారు తమ వినయ విధేయతలను తార స్థాయికి చేర్చినను, వృధా కార్యముల నుండి దూరముండినను, దైవ మార్గములో ఖర్చు చేసినను తమ శీలమును రక్షించుకొనినను తమ ప్రతిజ్ఞలను పూర్తి చేసినను, తమ నమాజుల హక్కు చెల్లించినను వాటిని రక్షించుకొన్నను. ఓ అల్లాహ్ ! మమ్ములను నీ అనుగ్రహముల తెరలో సురక్షితముగా నుంచుము లేనిచో మేము అన్యక్రాంతమగుదుమని అందురు. అల్లాహ్ అనుగ్రహముతోనే అతని రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు వరుసగా కృషి చేయును. అమోద స్థాయిని పొందును. రహీమియ్యత్‌ను ఆకర్షించుటకు వరుసగా కృషి చేయవలెను. అప్పుడే అల్లాహ్ అనుగ్రహములు లభించును. అల్లాహ్ అనుగ్రహముతోనే మానవుడు ఆమోదించ బడును. అంతము శ్రేష్టమగును.

కావున ఒక స్వచ్ఛమైన విశ్వాసి ఎల్లప్పుడు ఈ సూక్ష్మాంశమును ముందుంచుకొన వలెయును. పై ఆచరణల వలన ఒక విశ్వాసి సఫలుడైనాడని అల్లాహ్ తెల్పినప్పటికి ఆ సఫలతను తమ జీవిత భాగములుగా మరల్చు కొనుటకు ప్రయత్నించవలెను. మరియు అల్లాహ్ అనుగ్రహం వలన లభించే అభివృద్ధి, అనుగ్రహం తమ ప్రయత్నముల వలనే సాధ్యమైనవని భావించకూడదు. అంతేగాక

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

ప్రతి అభివృద్ధి తదుపరి నేను ఏమి సాధించలేదు అని భావించవలెను. ఒకవేళ ఈ స్థితి ఏర్పడినచో మనము అభివృద్ధి చెందుతు వెళ్ళగలము. లేనిచో గర్భంలో ప్రవేశించి కూడ పరిపూర్ణ పోషణ పొందలేక కొన్ని వారముల తదుపరి వృధా అయ్యే అటువంటి ఇంద్రియము వలే మన స్థితికూడ అగును. మన కర్మలు కూడ అల్లాహ్ అనుగ్రహమును తాత్కాలికంగా ఆకర్శించేవి అయినప్పటికి తదుపరి మన దుష్కర్మల వలన వ్యర్థమై వృధా అవుతుంటాయి.

నేను తెల్పినట్లు మన దృష్టి అంతము వైపు ఉండవలెను. తద్వారా అల్లాహ్ అనుగ్రహముతో అతని కరణను ఆకర్షించుటకు మన ప్రతి కర్మతో ఒక ఫలము లభించవలెను. ఆరాధనలలో ఎంత వృద్ధి చెందితే అంత వినయమును ప్రదర్శించవలెను. ఆc హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం ప్రార్ధనల అందము, భీతిని మనము ఊహించలేము. అయినను వారు కూడ నేను అల్లాహ్ అనుగ్రహముతోనే స్వర్గములో ప్రవేశించెదను అని తెల్పెను. కావున మరొకరిని వారి కర్మలు ఎలా స్వర్గమునకు తీసుకవెళ్ళును. లేదా అల్లాహ్‌తో ఎలా రాజీ పడను. ఆc హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లంనకు అల్లాహ్ నమ్మకమును కల్గించెను. వారు ప్రపంచమును సవరించుటకు వచ్చిరి. వారి ఆచరణల వలె మరెవరి ఆచరణలు లేవు. వారు తమ భక్తిని ఎంత మేరకు వృద్ధి చేసుకొనిరనగా నవాఫిల్‌లో కూడ తమ పాదములు కంపించుచున్న ఆలోచన కూడ కల్గేది కాదు. కావున అల్లాహ్ అనుగ్రహమును ఆకర్షించుటకు క్రమముగా వినయ విధేయతలలో, భక్తిలో వృద్ధి చెందవలెను. ప్రతి విశ్వాసికి తన నమాజ్‌లను ఆరంభించి, ముగించునప్పుడు ఒక స్పష్టమైన మార్పు కన్పించవలెను. నమాజ్ ప్రారంభించే ముందు అతనిలో ఏదైన గర్వము, అహంకారము ఉన్నచో నమాజ్ ముగిసే సమయం వరకు అతని హృదము ఈ విషయముల నుండి దూరము కావలెను. ఇటులనే ఇతర ఆరాధనలు కలవు. ప్రతి ఆరాధన ముగింపు అతని గర్వమును అంతము చేసి విధేయతను అవలంభించుటకు మూలం కావలెను. తమ దైనందిన కార్యములలో ఒకరు మరొకరితో వ్యవహర్చి ఏ సందర్భమున అల్లాహ్ ప్రీతిని పొందుటకు వినయమును ప్రధర్శించవలెను. కావున మన ఆరాధనలన్నియు మనలను ఉన్నతము వైపునకు తీసుక వెళ్ళునవిగా ఉండవలెయును. తద్వారా అల్లాహ్ దయ అతనికి ఎల్లప్పుడు తాజా, ఆరోగ్యకరమైన ఫలములివ్వవలెను. ప్రతి రోజు మన బలహీనతలను గుర్తు చేసుకొనుచు అల్లాహ్ అనుగ్రహము కొరకు తాపత్రయము చెందవలెయును. అల్లాహ్ మనందరిని పశ్చత్తాపము పడువారిగా చేయుగాకా! మన ప్రతి సత్కర్యాము అల్లాహ్ దృష్టిలో సత్కార్యమై, అల్లాహ్ సంతృప్తిని పొందుటకు కారణము కావలెయును. అల్లాహ్ దృష్టిలో సఫలమగువారిలో మనందరిని చేర్చుకొనుగాకా!

(7వ పేజీ తరువాత) నేడు నేను ఈ విద్య నుండి పశ్చత్తాపము తెలుపుచున్నానను ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకర్థమైనదని వారనిరి. అనంతరం ఈ విద్య ఇస్లాంకు ప్రత్యేకమైనది కాదు, ఎవైహజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎవరైనా హిందువు, క్రైస్తవుడు ఈ విద్యలో నైపుణ్యం పొందగోరినచో పొందవచ్చును. అందుకే నేటి నుండి నా అభిమానులు ఎవరు కూడ దీనిని ఇస్లాం భాగముగా భావించకూడదు. కాని ప్రాపంచిక విద్యగా బావించి చేయదలచినచో చేయవచ్చునని వారొక కరపత్రము జారీ చేసిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. అల్లాహ్ తాలా వారికి దూరదృష్టి కలిగించెనని నేను చెప్పియుంటిని. ఇందుకు మన వద్ద ఒక ఆశ్చర్యకర సాక్ష్యము గలదు. అదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ప్రకటన చేయక పూర్వము బరాహీనె అహ్మదియ్య మాత్రమే వ్రాసి యుండిరి. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ అగునని వారు అర్థము చేసుకొనిరి. తాను ఏదో ఒక ప్రకటన చేయుదునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు కూడ అప్పటికి తెలియలేదు. ఆ రోజులలోనే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఉత్తరములో ఒక పద్య పంక్తి వ్రాసిరి. గతములో కూడ నేనీ పంక్తిని ప్రస్తావించినాను.

**హం మరీజోంకి హై తుమీపే నిగాహ్ తుమ్ మసీహా బనో ఖుదా కే లియే**

అనగా మా లాంటి రోగులకు మీరే ఆశాదీపం. దేవుని నామమున మీరు మా కొరకు మసీహ్ (వైద్యులు)గా మారగలరు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. వారు దైవ స్వప్నములు చూసేవారని ఈ విషయము తెలుపును. ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ కాబోవుచున్నాడని అల్లాహ్ తాలా వారికి తెలిపియుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే వారు మృతి చెందిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయుదురు వారిని విశ్వసించుటలో మీరు ఆలస్యము చేయకూడదని వారు సంతానాన్ని ఆదేశించియుంటిరి. వారి గురించి మరింత పరిచయము ఏమనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ వివాహము కూడ వారి కుటుంబములో అయినదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వ్రాసిరి.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 101 నుండి 103)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు వారి అల్లుడు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట ఏ స్థాయి కలిగి యుండును. మిస్మరిజమ్ సంకల్ప శక్తి విశ్వాస సంకల్ప శక్తి ఎదుట నిలువలేదు. అల్లాహ్ తాలా ప్రసాదించిన సంకల్ప శక్తిలో మానవుని సంకల్పశక్తిలో చాలా వ్యత్యాసముండును. (ఏ మస్జిద్‌లో వారు ఖుత్బా ఇచ్చుచుండిరో ఇట్లనిరి) ఇదే మస్జిద్ ముబారక్‌లో అనగా పై కప్పున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చునే వారు. ఒక సారి వారు సమావేశములో ఉపస్థితులై యుండగా లాహోర్‌లో ఏదో ఒక కార్యాలయములో కోశాధికారిగా పని చేయుచున్న హిందువు వ్యక్తి మిస్మరిజంలో మంచి నిపుణుడు యుండెను. నేను మిర్జా గారి మీద మిస్మరిజం చేయడంతో వారు సమావేశములో నృత్యము చేయుదురు తద్వారా (నవూజుబిల్లాహ్) ప్రజల ముందు వారికి అవమానము జరుగునని ఒక వివాహ బృందముతో అతడు ఖాదియాన్‌కు వచ్చెను. ఈ సంఘటనను స్వయముగా ఆ హిందువు ఒక అహ్మదీకి వినిపించెను. ఈ పుస్తకము ఫలానా హిందువుకు ఇవ్వగలరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్‌కు చెందిన ఈ అహ్మదీతో తన పుస్తకము పంపిరి. ఆ అహ్మదీ మిత్రులు ఆ పుస్తకము అందించిరి. హజ్రత్ గారు తమ పుస్తకము మీకెందుకు పంపినారు, మీకు వారితో గల సంబంధమేమిటని అతనితో ప్రశ్నించిరి. అప్పుడు ఆ హిందువు తన సంఘటన వినిపించెను. నాకు మిస్మరిజంలో ఎంత పైపుణ్యత గలదనగా నేను ఒక తాంగాలో కూర్చొని ఒక వ్యక్తిపై శ్రద్ధ వేయగా నేను శ్రద్ధ వేసిన వ్యక్తి తాంగా వెనుక పరుగెత్తుకుంటూ వచ్చును. వాస్తవానికి నేను తెలియదు అతడు నాకు తెలియదు. ఇంకా అతడిట్లు తెలిపెను. ఆర్యా మతమునకు విరుద్ధముగా అనేక పుస్తకములు వ్రాసినారని మిర్జా గారి గురించి ఆర్యులు, హిందువుల నుండి నేను వినియుంటిని. నేను మిర్జా గారి మీద మిస్మరిజం ద్వారా ప్రభావము వేయుదనని సంకల్పించితిని. వారు సమావేశములో కూర్చొనియుండగా వారిపై శ్రద్ధ వేసి వారి అభిమానుల ఎదుట వారికి అవమానము కలిగింతును. నేనొక వివాహము సందర్భమున ఖాదియాన్ వెళ్లినాను. సమావేశము జరుగుచుండెను. ద్వారము వద్ద కూర్చొని నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. వారు (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను శ్రద్ధ వేయగా ఎలాంటి ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టినదని నేను భావించితిని. అందుకే గతము కంటే అధికముగా నేను శ్రద్ధ వేయడం మొదలు పెట్టినాను. అయినను వారిపై ఎలాంటి ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నమైయుండిరి. వారి సంకలప్పశక్తి ఇంకా గట్టిగా యున్నదని నేను ఆలోచించితిని. కనుక నాకు తెలిసినదంతయును ఉపయోగించి నా సర్వ శక్తిని ఉపయోగించినాను. కాని నేను నా శక్తినంతటిని ఉపయోగించి కూర్చొనగా ఒక పులి నా ముందు కూర్చొని యున్నది, అది నాపై దాడు చేయదలచినట్లు నేను చూచినాను. (ప్రతి సారి ఒక పులి కనిపించేది. కాని చివరి సారి ఆ పులి దాడి చేయదలచినదని కూడ ప్రస్తావన గలదు. ఏది ఏమైనపకప్పటికి అతడిట్లనెను.) నేను భయపడి నా పాదరక్షలు తీసుకొని అక్కడి నుండి పారిపోయినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తన అనుచరులతో అనిరి. అందుకే ఒక వ్యక్తి మెట్ల నుండి నా వెనుక క్రిందికి దిగెను. అతడు మస్జిద్ సమీపములో యున్న కూడలిలో నన్ను పట్టుకొనెను. అప్పుడు నేను చాలా భయానికి గురి అయినందున పట్టుకొనువారితో నేనిట్లంటిని. నా మెదడు పని చేయడం లేదు, ఇప్పుడు నన్ను వదిలిపెట్టుము. తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదును. కనుక అతన్ని వదిలివేయబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు వ్రాస నాతో పొరపాటు జరిగినది, నేను మీ స్థాయిని గుర్తించలేకపోయిననానని అనెను. కనుక మీరు నన్ను క్షమించగలరు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మియా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 24, JUN 2021 Issue No. 25.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

అబ్దుల్ అజీజ్ ముఘల్ లాహోర్ వారు ఇట్లు వినిపించేవారు. (వారి వంశీయులైన అనేకులు ఇక్కడ కూడ యున్నారు) మిర్జా గారికి మిస్మరిజం తెలుసు, ఈ విద్యలో వారు నీ కంటే ఎక్కువున్నారని నీవెందుకు భావించలేదని నేను ఆ హిందును అడిగినాను. అతడిట్లనెను. ఇది సాధ్యము కాదు. ఎందుకనగా మిస్మరిజం కొరకు శ్రద్ధ అనవార్యము. ఈ పని పూర్తి నిశ్శబ్దము, మౌనమును కోరును. కాని మిర్జా గారు మాట్లాడుచుండిరి. అందుకే వారి సంకల్పశక్తి పృథ్వీది కాక ఆకాశానిదని నేను గ్రహించినాను. మరో సందర్భమున జాతి అభివృద్ధి కోసం మన బాధ్యతలను ప్రస్తావించుచు, మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధార్మిక వ్యవహారములలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యెక్క స్థాయిని గూర్చి ఎంత పౌరుషంగా యుండేవారో తెలియజేయుచు ఇలా తెలిపిరి.

జాతి అభివృద్ధి కోసం పాటించవలసిన సూచనలు ఏమిటనగా సిద్ధాంతంలోనైన, వ్యవహారికంలోనైన ప్రతి ఒక్కరు నిజాయితిని అలవర్చుకొనవలెను. కేవలం మసీహ్ మరణంను విశ్వసించి మరియు మాకు ఇదియే సరిపడునని తెల్పుకోవడం సరికాదు. బదులుగా మసీహ్ మరణ వ్యవహారమును దృష్టి యందుంచుకొనుచు మనము దానిని ఎందుకు విశ్వసించాలి అని ఆలోచించుము. మనకు మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు నష్టమేమిటినగా ప్రథమముగా మపీహ్ సజీవ సిద్ధాంతము వలన హజ్రత్ ఈసా అలైహిస్సాలాం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారగుదురు. వాస్తవానికి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లాంటి గొప్ప ప్రవక్త మరెవ్వరు లేరు, ఇకపై ఉండరు కూడ. మరియు మసీహ్ సజీవ సిద్ధాంతము స్వీకరించడం వలన ప్రపంచ నలుమూలలను వాస్తవముగా సంస్కరించినటువంటి మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మసీహ్ ఆధిక్యతను సంతరించిన వారగుదురు. ఇది ఇస్లాం సిద్ధాంతాలకు విరుద్ధం. మసీహ్ ముహమ్మద్ ప్రవక్తసల్లల్లాహ్ అలైహి వస్సలం కన్న గొప్పవారనే ఆలోచనను ఒక్క క్షణం కోసమైన మన హృదయంలో కల్గనీయలేము. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భూమిలో సమాధి కాగా హజ్రత్ ఈసా అలైహిస్సాలాం మాత్రం నాలుగవ ఆకాశంపై సజీవంగా ఉన్నారు అనే నమ్మకం ఇస్లాంను ఎంతగానో కించపర్చినట్లవుతుంది.

మసీహ్ సజీవ సిద్ధాంతము వలన కలుగు రెండవ నష్టం ఏమిటనగా దాని ద్వారా దేవుని ఏకత్వానికి కలంకం ఏర్పడును. ఈ రెండు నష్టాల దృష్ట్యనే మనము మసీహ్ మరణ వ్యవహారంలో శ్రద్ధ కనబర్చుతున్నాము. ఒక వేళ ఈ రెండు నష్టాలు లేనిచో మసీహ్ ఆకాశంలో ఉన్నను, లేదా భూమిలో ఉన్నను మనకు ఎలాంటి సంబంధము యుండేది కాదు. కాని అతని ఆకాశ జీవితం మూలంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవమానం కలుగుతుంది, ఏకేశ్వర ఆరాధనలో మార్పు కలుగుతుంది. ఇట్టి నేపథ్యంలో మనము ఎలా ఆ సిద్ధాంతమును భరించగలము. అంతేగాక మసీహ్, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న గొప్పవారు అనే సిద్ధాంతమును విశ్వసించాలి అనే వాక్కును కూడ వినుటకు మేము సిద్ధంగా లేము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెలిపిరి. ఏప్పుడైనా సాధారణ అహ్మదీయులు మసీహ్ మరణం గూర్చి చర్చించు చున్నప్పుడు, ఆధారాలను ప్రవేశపెడుచున్నప్పుడు వారిలో ఉత్సాహం కల్పించక పోవడమే గాక, వారు ఈ ఆంశంపై చర్చను జరుపు సందర్భము ఎలా ఉండుననగా సాధారణంగా ముచ్చటిస్తున్నట్లు ఉండడాన్ని మనము చూస్తుంటాము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఆంశంపై చర్చజరుపుచున్నప్పుడు వారు ఉద్రేకము వలన కంపించేవారు. మరియు వారి సంభాషణలో ఎంత వైభవం కన్పించేదనగా వారు మసీహ్ సజీవ సిద్ధాంతాన్ని ముక్కలు, ముక్కలు చేయుచుండేవారు. ఆ సందర్భములో వారు పూర్తిగా ప్రకోపానికి లోనయ్యేవారు. అంతేగాక ప్రపంచ అభివృద్ధిలో ఆటంకముగా నున్న ఈ బరువైన రాయిని నేను తీసి దూరంగా విసిరివేయుచున్నాను మరియు ప్రపంచం అంధకారంలో మునిగిపోగా నేను దానిని ఉషోదయంలోనికి తీసుకవెళ్తున్నానన్న ధోరణిని చాలా ఉత్తేజంతో తెల్పేవారు. వారు ఈ ఆంశంపై ఎప్పుడు ఉపన్యసించినను వారి వాక్కులో ఒక ప్రత్యేకమైన ఉత్తేజం కన్పించేది. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంపై మసీహ్ ఆసీనుడై ప్రవక్త గారి గౌరవ, మర్యాదలను ఆక్రమించుకున్నందున మసీహ్ నుండి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పీఠంను, గౌరవ మర్యాదలు స్వాదీన పర్చుకుంటున్న దృశ్యంను తలపింపజేసేవారు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంలో ఉన్నటువంటి పౌరుషం, కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ఇంత పౌరుషం మరియు ఉద్రేకం గల వారి గూర్చి నేటి ఉలమాలు చేస్తున్న ప్రచారం ఏమిటంటే వారు తమకు తాము హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఉన్నతమైన స్థాయిని ప్రకటించుకున్నారు, లేదా అహ్మదియ్యత్‌కు ఉన్నత స్థానాన్ని ఇచ్చారు అని. (నవూజు బిల్లాహ్) వారిపై ఆశ్చర్యం కల్గుతుంది.

ఏప్పుడైనా ఏవరికైనా అల్లాహ్ తాలా ఒక ఉన్నతమైన స్థానం కల్పించినచో దానిని గూర్చి ఇతరులకు ఎలా మార్గదర్శనం కల్పిస్తాడు అనే సంఘటనలను, ఏ విధముగా మార్గదర్శనము చేయును, ఏ విధముగా వారి అంతర్గతమును కూడ వారికి స్పష్టపరచునని తెలిపిరి. ఇది సంఘటన కాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాఖ్యానము. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మానవుడు ఇటువంటి స్థానములో నిలిచినప్పుడు (అనగా అల్లాహ్ తాలా స్వయముగా ఉన్నత స్థాయిలో నిలిపినచో) అల్లాహ్ తాలా తరపున స్వయముగా మార్గదర్శనము లభించుచూ పోవును. అతనికి ఎటువంటి రహస్య వాణి అందుననగా దానిని మనము దైవవాణి అని కూడ అనలేము, అలాగే దైవవాణితో సంబంధము లేని విషయమని కూడ అనలేము. అది అక్షర రూపంలో దైవవాణి కానందున దైవవాణి అనలేము. దైవవాణి కాదని ఎందుకు అనలేమనగా అది ఆచరణాత్మక దైవవాణిగా యుండును. మానవుని హృదయముపై అల్లాహ్ తాలా కాంతి అవతరించి విషయము ఇట్లు గలదని సూచించును. వాస్తవానికి అక్షరాలలో ఈ విషయము తెలపబడదు.

ఇట్లనిరి. కొన్ని సార్లు దీని కంటే కూడ స్పష్టముగా ఏదేని విషయము చెప్పబడినప్పుడు దానిని సత్యస్వప్నము అందురు. (స్పష్టముగా అయినప్పుడు సత్యస్వప్నము కూడ అగును.) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారు. చాలా మంది నా వద్దకు వచ్చినప్పుడు వారిలో నుండి కిరణాలు వెలువడినట్లు నాకు తెలియును. తద్వారా వారిలో ఈ ఈ లోపములు లేదా విశిష్టతలు యున్నట్లు నాకు తెలియును. కాని వారికి ఆయా లోపము తెలుపే అనుమతి యుండదు. .... అల్లాహ్ తాలా తన పద్ధతి ప్రకారము మానవుడు తనకు తాను తన స్వభావమును బహిర్గతపర్చనంత వరకు అతన్ని అల్లాహ్ తాలా నేరస్తునిగా నిర్ణయించడు. కనుక ఈ పద్ధతి ప్రకారము సందేశహరులు వారి రూపుల పద్ధతి కూడ ఇటులనే యుండును. ఒక వ్యక్తి తన లోపమును స్వయముగా బహిర్గత పర్చనంత వరకు వారు అతని అంతర్గత లోపమును ఎవరితో ప్రస్తావించరు.

[అల్‌ఫజల్ 9 మార్చి 1938 పుట 3 నం.55 సంపుటి 26]

అల్లాహ్ తాలా తన ప్రియుల సత్యమును ప్రత్యక్షపరచుటకు ఎటుల ఇతరులకు కూడ సంకేతము చూపునో అను విషయము గురించి అహ్మదియేతరునితో స్బంభవించిన ఒక సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఇతరులకు కూడ కనిపించే కిరణాలు ఒక మానవుని శరీరము నుండి ఎలా వెలువడుననే ఆలోచన ఈ సంకేతమును బాహ్యముగా భావించడం వలన మాత్రమే ఏర్పడును. ఇది సత్యస్వప్న సంఘటన అని వారు భావించినచో ఇటువంటి అనుమానములు వారి హృదయములో కలిగేవి కావు. మూసా కాలము అటుంచితే ఈ కాలములో కూడ అల్లాహ్ తాలా పలు సంకేతములను చూపినట్లు మనము చూచుచున్నాము. వీటిలో సత్యస్వప్న చూపు కలిగినవారికి అల్లాహ్ తాలా కాంతులను బాహ్య రూపములో చూపెను. తద్వారా దాని ఆధ్యాత్మిక స్థితితో ఆనందము పొందిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz